## బంగ్లాదేశ్ లో అదుపుతప్పిన పరిస్థితులు...
## ఢాకాలో ప్యాలెస్ ను వీడి సురక్షిత ప్రాంతానికి ప్రధాని!

ఢిల్లీ: బంగ్లాదేశ్ విముక్త పోరాట వీరుల కుటుంబ సభ్యులకు రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ విద్యార్థులు సాగిస్తున్న పోరాటం తీవ్ర రూపం దాల్చింది. బంగ్లాదేశ్ లో ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే అదుపు తప్పినట్టే కనిపిస్తోంది. ఇవాళ ఆందోళనకారులు రాజధాని ఢాకాలోని ప్రధానమంత్రి నివాస భవనాన్ని ముట్టడించారు. దాంతో ప్రధాని షేక్ హసీనా తన సోదరితో కలిసి 'గాన భవన్' ప్యాలెస్ ను వీడి సురక్షిత ప్రాంతానికి వెళ్లిపోయారు. అందుకోసం ప్రత్యేక హెలికాప్టర్ ను ఉపయోగించినట్టు తెలుస్తోంది. నిన్న జరిగిన హింసలో 98 మంది మరణించగా, దేశంలోని అనేక ప్రాంతాలకు ఘర్షణలు పాకాయి. ప్రధాని పదవి నుంచి షేక్ హసీనా దిగిపోవాలంటూ నిరసనకారులు రోడ్లెక్కారు. కాగా, అధికారిక నివాసాన్ని వీడేముందు ప్రధాని షేక్ హసీనా ఓ సందేశాన్ని రికార్డు చేయాలని భావించినా, ఆందోళనకారుల ముట్టడితో అది సాధ్యం కాలేదు. కర్ఫ్యూ విధించినప్పటికీ లెక్కచేయకుండా ఇవాళ వేలామంది నిరసనకారులు ఢాకా వీధుల్లో కవాతు చేస్తూ ప్రధాని నివాసాన్ని ముట్టడించారు. సైన్యం, పోలీసులు బారికేడ్లు, ముళ్లకంచెలు అడ్డుగా పెట్టినప్పటికీ, భారీ సంఖ్యలో తరలివచ్చిన నిరసనకారులు వాటిని తొలగించుకుని ముందుకు పోయారు. తాజా పరిణామాల నేపథ్యంలో, బంగ్లాదేశ్ ఆర్మీ చీఫ్ వకీర్ ఉజ్ జమాన్ దేశాన్ని ఉద్దేశించి కీలక ప్రసంగం చేయనున్నారు.

## నాగార్జున సాగర్ 6 గేట్లు
## ఎత్తి దిగువకు నీటిని వదిలిన అధికారులు

హైదరాబాద్: నాగార్జున సాగర్ ప్రాజెక్టులోని ఆరు గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదిలారు. అధికారులు కృష్ణమ్మకు జలహారతి ఇచ్చి నీటిని విడుదల చేశారు. ఎగువ నుంచి భారీగా వరద నీరు నాగార్జున సాగర్‌లోకి చేరుతోంది. దీంతో కొన్ని గేట్లను ఎత్తారు. తొలుత దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేసేందుకు మూడుసార్లు సైరన్ మోగించారు. ఆ తర్వాత ఒక్కో గేటును ఎత్తారు. సాగర్ క్రస్ట్ గేట్ల ద్వారా దాదాపు 2 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నట్లు అధికారులు వెల్లడించారు. శ్రీశైలం నుంచి వచ్చే వరదను అంచనా వేసి మరిన్ని గేట్లను ఎత్తే అవకాశముంది. నల్గొండ, సూర్యాపేట, పల్నాడు, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఒక్కో గేట్ నుంచి 7,300 క్యూసెక్కుల చొప్పున మొత్తం 43,800 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. నాగార్జునసాగర్ పూర్తిస్థాయి నీటి మట్టం 590 అడుగులు కాగా, సాగర్ ప్రస్తుత నీటి మట్టం 582.60 అడుగులుగా ఉంది. పూర్తి నీటి నిల్వ సామర్థ్యం 312.50 టీఎంసీలు, ప్రస్తుత నీటి నిల్వ 290.51 టీఎంసీలు. ప్రస్తుతం నాగార్జున సాగర్ ఇన్-ఫ్లో 3,23,748 క్యూసెక్కులు కాగా, ఔట్ ఫ్లో 83,331 క్యూసెక్కులు.

## ఆర్టికల్ 370 రద్దుకు ఐదేళ్లు..
## జమ్మూకశ్మీర్‌లో హై అలర్ట్

ఢిల్లీ : జమ్మూకశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసి నేటికి ఐదేళ్లు పూర్తయిన సందర్భంగా కేంద్రం అప్రమత్తమైంది. అక్కడ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భద్రతను కట్టుదిట్టం చేసింది. లోయలో ఇటీవల ఉగ్రవాదులు చెలరేగిపోతున్న నేపథ్యంలో భద్రతా దళాలను కేంద్రం అలర్ట్ చేసింది. సైనిక సిబ్బందిని తరలించే కాన్వాయ్‌లపై ఉగ్రదాడి జరిగే అవకాశం ఉందన్న ని

ఘా వర్గాల సమాచారంతో కాన్వాయ్‌ల రాకపోకలను నిలిపివేసింది.

అమర్‌నాథ్ యాత్ర వాహనాలపైనా ఇలాంటి ఆంక్షలే విధించింది. అలాగే, ఉగ్రదాడి ముప్పు నేపథ్యంలో బలగాలు ఒంటరిగా ఉండొద్దని కేంద్రం ఆదేశించింది. కాగా, తొలిసారి ఈ ప్రాంతంలో అస్సాం రైఫిల్స్‌ను మోహరించారు. చొరబాట్లు, అనుమానాస్పద కదలికలను పర్యవేక్షించేందుకు సరిహద్దుల వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. కాగా, జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హోదా కల్పించే 370 అధికరణను 5 ఆగస్టు 2019న కేంద్రం రద్దు చేయడంతోపాటు జమ్మూకశ్మీర్‌ను రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజించింది.

## చంద్రబాబు అనుభవజ్ఞుడు..
## ఆయన నుంచి నేర్చుకోవాల్సింది ఎంతో ఉంది

మొదటి పేజి తరువాయి

ఎంతో ఉందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. అమరావతిలో నిర్వహించిన కలెక్టర్ల సమావేశంలో పవన్ ఈ వ్యాఖ్యలు చేశారు. రాజ్యాంగం ఎంత గొప్పదైనా దానిని అమలు పరిచేవారు సరిగా లేకపోతే ఆ వ్యవస్థ పనిచేయదని పవన్ పేర్కొన్నారు. బలహీనమైన రాజ్యాంగం ఉన్నా ప్రజల కోసం పనిచేసే వారు ఉంటే ఆ వ్యవస్థ బాగా పనిచేస్తుందని అభిప్రాయపడ్డారు. నేర్చుకోవాలనుకునే తపన ఉన్న తనలాంటి వారందం కలిసి వ్యవస్థలను ముందుకు తీసుకెళ్తామని పేర్కొన్నారు. చంద్రబాబు విజన్‌ను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. విభజన వల్ల ఎన్నో ఇబ్బందులు పడ్డామని, అవమానాలు ఎదుర్కొన్నామని పేర్కొన్నారు. సీఎం చెబుతున్న స్కిల్ సెన్సెస్‌కు సలహాలు, సూచనలు అవసరమని వివరించారు.

రాష్ట్రం వికసిస్తేనే భారత్ సూపర్ పవర్ : 97 శాతం స్ట్రైక్ రేట్‌తో ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడిందన్న జనసేనాని.. ఒకవేళ ఈసారి అధికారంలోకి రాకపోయినా కూడా ప్రజాస్వామ్యంలో నిలబడి వ్యవస్థను బలోపేతం చేయాలని అనుకున్నట్టు చెప్పారు. తమది బాధ్యతాయుత ప్రభుత్వమని పేర్కొన్నారు. ఒక రాష్ట్రం ఎలా ఉండకూడదో చెప్పేందుకు గత ఐదేళ్లలో రాష్ట్రం ఉదాహరణగా నిలిచిందన్నారు. రాష్ట్రంలో ఒకే రోజు 13,326 గ్రామాల్లో సభలు ఏర్పాటు చేసి తీర్మానాలు చేశామని, గ్రామాల్లో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ అమలు చేస్తున్నట్టు పేర్కొన్నారు. పిఠాపురంలో లిక్విడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌ను పైలట్ జెక్టుగా చేపడుతున్నట్టు పవన్ తెలిపారు. 2047 నాటికి భారత్ సూపర్ పవర్ కావాలంటే రాష్ట్రం వికసిత ఆంధ్రప్రదేశ్ కావాల్సిన అవసరం ఉందని పవన్ నొక్కి చెప్పారు.

## యంగ్ ఇండియా స్కిల్స్
## యూనివర్సిటీ చైర్మన్‌గా ఆనంద్ మహీంద్రా

మొదటి పేజి తరువాయి

న్యూయార్క్‌లో ఎన్నారైల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... యువతలో నైపుణ్యతను పెంపొందించడం కోసం తమ ప్రభుత్వం కొత్త యూనివర్సిటీని తీసుకువచ్చిందన్నారు. ఇది పీపీపీ మోడల్‌లో ఉంటుందన్నారు. ఈ యూనివర్సిటీకి చైర్మన్‌గా ఉండాలని తాను ఆనంద్ మహేంద్రకు విజ్ఞప్తి చేశానన్నారు. ఆయన రెండు రోజుల్లో స్కిల్స్ యూనివర్సిటీ చైర్మన్‌గా బాధ్యతలు తీసుకునే అవకాశం ఉందన్నారు. ఈ నెల 1న ముచ్చర్లలో స్కిల్స్ యూనివర్సిటీకి సీఎం శంకుస్థాపన చేశారు.

పెట్టుబడుల కోసమే ఇక్కడకు వచ్చా

పెట్టుబడుల సమీకరణ కోసమే ఈ రోజు న్యూయార్క్ పర్యటనకు వచ్చానన్నారు. హైదరాబాద్ నగరానికి ప్రపంచస్థాయి ఐటీ సంస్థలు వచ్చాయన్నారు. అధికారంలో టీడీపీ ఉన్నా, కాంగ్రెస్ ఉన్నా, మరో పార్టీ ఉన్నా హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేయడానికి ప్రణాళికలు రచించి ముందుకు సాగుతున్నామన్నారు. ఔటర్ రింగ్ రోడ్డు, ఇంటర్నేషల్ ఎయిర్ పోర్ట్, హైటెక్ సిటీ నిర్మించామన్నారు. 159 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్డు వస్తేనే ఇంత అభివృద్ధి జరిగిందంటే... ఈరోజు 250 కిలో మీటర్లతో రీజినల్ రింగ్ రోడ్డు నిర్మిస్తున్నామన్నారు. హైదరాబాద్ నగరానికి ఔటర్ రింగ్ రోడ్డు మణిహారం అయితే, రీజినల్ రింగ్ రోడ్డు వడ్డాణం అవుతుందని వ్యాఖ్యానించారు. రీజినల్ రింగ్ రోడ్డు నుంచి తెలంగాణ సరిహద్దుల వరకు రూరల్ రీజియన్‌గా మూడు లేయర్ల కింద అభివృద్ధి చేసేలా, మెగా మాస్టర్ ప్లాన్‌తో ముందుకు సాగుతున్నామన్నారు. ప్రపంచంలో చాలామంది వైద్యం కోసం మన దేశానికి, మన రాష్ట్రానికి వస్తున్నారన్నారు.

## మహాలక్ష్మి పథకంలో కండక్టర్ల నిర్వాకం



హైదరాబాద్ : మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం తెలంగాణ సర్కార్ మహాలక్ష్మి పేరిట ఓ ప్రత్యేక పథకాన్ని తీసుకువచ్చిన విషయం తెలిసిందే. అయితే, ఈ పథకం ఎంత పాప్యులర్ అయిందో, అంతే విమర్శలు కూడా ఎదుర్కొంటోంది. ఇటీవల ఈ స్కీమ్‌ను అడ్డుపెట్టుకుని కొంతమంది కండక్టర్లు అడ్డదారులు తొక్కుతున్నారని ఓ నెటిజన్ ఆరోపించారు. దీనిపై టీజీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ స్పందించారు.

అసలేం జరిగిందంటే..

ఆర్టీసీ బస్సుల్లో కొంతమంది కండక్టర్లు మహాలక్ష్మి పథకాన్ని తమ జేబులు నింపుకోవడానికి వినియోగించుకుంటున్నారనేది ఆ నెటిజన్ ఆరోపణ. పురుషుల వద్ద టికెట్ కోసం డబ్బులు తీసుకుని, మహిళలకు ఇచ్చే జీరో టికెట్ ఇస్తున్నట్లు నెటిజన్ ఆరోపించారు. అదేంటని అడిగితే... పొరపాటున ఇచ్చినట్లు చెప్పి, ఆ టికెట్‌ను చించివేసి ఇంకో టికెట్ ఇస్తున్నారట. దీనికి స్వయంగా తనకు జరిగిన అనుభవాన్ని నెటిజన్ ఉదహరించడం గమనార్హం. జూన్ 26న, జూలై 7న, ఆగస్టు 4న ఇలా మూడుసార్లు తన వద్ద డబ్బులు తీసుకుని మహాలక్ష్మి పథకానికి సంబంధించిన జీరో టికెట్ ఇచ్చినట్లు వాటి తాలూకు ఫొటోలను ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఆయన షేర్ చేశారు. ఇది లూటీ వ్యవహారం అని, దీనిపై దృష్టిసారించాలంటూ ఎండీ సజ్జనార్‌కు ట్యాగ్ చేశారు. దీనిపై స్పందించిన సజ్జనార్ ఈ ఘటనకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే ప్రయాణికుడికి కలిగి అసౌకర్యానికి చింతిస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో మహాలక్ష్మి జీరో టికెట్లపై ఆర్టీసీ ఉన్నతా ధికారులు దృష్టిసారించాల్సిన అవసరముందంటూ నెటిజన్లు చెబుతున్నారు. ఈ మోసాలను ప్రారంభంలోనే నిలువరించాలని వారు కోరుతున్నారు.

# రాష్ట్రం ప్రస్తుతం 15 లక్షల కోట్ల అప్పులో...

మొదటి పేజి తరువాయి




ఏపీలో వైసీపీ పాలనలో ప్రజా ధనాన్ని ఏ విధంగా దుబారా చేశారనే విషయంపై సీఎం చంద్రబాబు తాజా గా వివరించారు. జిల్లా కలెక్టర్ల సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ.. జగన్ ఫొటోల పిచ్చి.. ఆయన చేసి న విచ్చలవిడి ఖర్చులను వివరించారు. భూముల సర్వే చేపట్టిన తర్వాత.. సరిహద్దుల్లో పాతేందుకు రా ళ్లు కొనుగోలు చేశారని.. అయితే.. ఇవి అలాంటి ఇలాంటి గ్రానైట్ రాయికాదని.. ఉన్నతస్థాయి వర్గాలు ఇళ్ల లో వేసుకునే గెలాక్సీ గ్రానైట్ అని చంద్రబాబు వివరించారు.ఇలాంటి రాళ్లను పొలాల్లో పాతేందుకు ఎవరైనా కొంటారా? అని ప్రశ్నించారు. అంతేకాదు.. జగన్ ఫొటోలు వేయడం ఏంటని నిలదీశారు. ప్రజల ఆస్తులు, పేదల ఆస్తులపై ముఖ్యమంత్రుల ఫొటోలు ఎందుకుని ప్రశ్నించారు. తాను ముఖ్యమంత్రిగా ఉన్నా.. ఎప్పుడూ ఇలా ప్రజల ఆస్తులు, వారి హక్కు పత్రాలపై తాను ఫొటోలు వేసుకోలేదన్నారు. వ్యవస్థలనే కాకుండా రాష్ట్ర ఖజానాను కూడా జగన్ ఎలా విధ్వంసం చేసిందీ 7 శ్వేత పత్రాల రూపంలో వివరించామన్నారు. ఇక, రాష్ట్రం ప్రస్తుతం 15 లక్షల కోట్లరూపాయల అప్పుల్లో ఉందని చంద్రబాబు వివరించారు. 2014 విభజన సమయంలో కొన్ని సమస్యలు వచ్చాయని.. అయితే.. వాటికంటే, 2019 తరువాత వచ్చిన చేతకాని పాలన వల్లే రాష్ట్రానికి తీవ్ర నష్టం జరిగిందని చంద్రబాబు చెప్పారు. తాము నిర్వహిస్తున్న ప్రజాదర్బార్‌లలో వస్తున్న ప్రజా సమస్యల్లో సగానికి పైగా భూ సమస్యలే ఎక్కువ వున్నాయని తెలిపారు. ఎంత విచ్చలవిడిగా భూదందాలు చేసారో దీనిని బట్టి అర్థమవుతోందన్నారు. సైనిక పాలన ఈ విషయాలను ముందుగానే గుర్తించి.. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను తొలి సంతకంలోనే రద్దు చేసామని చంద్రబాబు వివరించారు. రాష్ట్రంలో ఇలాంటి విచ్చలవిడి తనం పనికిరాదని.. 14 ఏళ్ల తనసర్వీసులో ఇలాంటి తరహాలో ఎప్పుడూ వ్యవహరించలేదని అన్నారు. రాష్ట్రాన్ని ఇప్పుడు గాడిలో పెట్టాల్సి ఉందని చంద్రబాబు వివరించారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితి నుంచి రాష్ట్రాన్ని అభివృద్ధిలో పెట్టేందుకు ప్రతి ఒక్కరూ కష్టపడాలని ఆయన పిలుపునిచ్చారు. పాలనపై పలు విధానపరమైన నిర్ణయాలు తీసుకుంటూ దూసుకుపోతున్నారు. తాజాగా ఈరోజు సచివాలయంలో కలెక్టర్ల కాన్ఫరెన్స్ లో పాల్గొన్న చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇకపై, ప్రతి మూడు నెలలకు ఒకసారి కలెక్టర్ కాన్ఫరెన్స్ నిర్వహిస్తామని, ప్రజలను సంతృప్తి పరిచేలా పాలన చేయాలని సూచించారు. / ప్రజా వేదిక కూల్చివేతతో ప్రభుత్వం పాలన మొదలుబెట్టిందని, ఆంధ్ర రాష్ట్ర బ్రాండ్ ను దెబ్బతీసిందని విమర్శించారు. ఐఏఎస్ అధికారుల మనోధైర్యాన్ని కూడా వైసీపీ ప్రభుత్వం దెబ్బతీసిందని, గతంలో జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ఆంధ్రా ఐఏఎస్ ఆఫీసర్లు జగన్ పాలనలో అపఖ్యాతి పాలయ్యారని గుర్తు చేసుకున్నారు. సీఎం, డిప్యూటీ సీఎంల పనితీరుతో పాటు క్షేత్రస్థాయిలో పనిచేసే అధికారుల పనితీరును బట్టి కూడా ప్రభుత్వ పనితీరును ప్రజలు అంచనా వేస్తున్నారని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర పునర్నిర్మాణానికి కలెక్టర్ల సదస్సు నాంది పలకాలని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రభుత్వానికి వస్తున్న ఫిర్యాదుల్లో 50% భూ సమస్యలపైనే ఉన్నాయని, వాటిని పరిష్కరించే దిశగా అడుగులు వేయాలని సూచించారు. ఆర్థిక ఇబ్బందులున్నా సంపద సృష్టికి కొత్త విధానాలు, నిర్ణయాలు తీసుకోవాలని చంద్రబాబు సూచించారు. ప్రజా ప్రతినిధులను గౌరవించాలని, ఎమ్మెల్యేలు ఏమైనా చెబితే వినాలని అన్నారు. ప్రజలు తమకు అధికారాన్ని కట్టబెట్టారని తప్పు చేస్తే మళ్లీ అధికారంలోకి రాలేమని, అసెంబ్లీకి పోలేమని చంద్రబాబు అన్నారు. పరదాలు కట్టడాలు, రోడ్ బ్లాక్ చేయడాలు వంటివి చేయవద్దని, గత ప్రభుత్వంలో చాలా మంది మంత్రులు ఈసారి అసెంబ్లీలో అడుగుపెట్టలేకపోయారని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. ప్రభుత్వం అంతరంగాన్ని అనుసంధానం చేస్తూ ఒక యాప్ క్రియేట్ చేస్తామని చంద్రబాబు చెప్పారు.

# 'వక్ఫ్' అంటే ఏమిటి?..9.40 లక్షల ఎకరాలు.. రూ.1.2 లక్షల కోట్లు!

మొదటి పేజి తరువాయి




ఈ చట్టంలోని దాదాపు 40 సవరణలను కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. వక్ఫ్ బోర్డు అధికారాలకు అడ్డుకట్ట వేయాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోందని చెబుతున్నారు. 40 ప్రతిపాదిత సవరణల ప్రకారం.. వక్ఫ్ బోర్డులు ఆస్తులపై చేసిన క్లెయిమ్‌లను తప్పనిసరిగా ధృవీకరించాలి. ముస్లిం పర్సనల్ లా బోర్డు ప్రభుత్వం యొక్క ఈ చర్యను వ్యతిరేకించింది. వక్ఫ్ బోర్డు యొక్క చట్టపరమైన హోదా, అధికారాలలో ఎలాంటి జోక్యాన్ని సహించబోమని పేర్కొంది. 'వక్ఫ్' అంటే ఏమిటి? ఇస్లామిక్ చట్టం ప్రకారం మతపరమైన లేదా స్వచ్ఛంద ప్రయోజనాల కోసం ప్రత్యేకంగా అంకితం చేయబడిన ఆస్తులను వక్ఫ్ సూచిస్తుంది. ఇది ఇస్లాంలో ఒక రకమైన ధార్మిక ఏర్పాటు. వక్ఫ్ అంటే ఇస్లాం అనుచరులు దానం చేసిన ఆస్తి అని అర్థం. ఇది చర, స్థిరాస్తులు రెండూ కావచ్చు. సందేహాస్పద ఆస్తి యొక్క యాజమాన్యం మారిన వెంటనే, ఆస్తి యజమాని నుంచి అల్లాకు బదిలీ చేయబడినట్లు పరిగణించబడుతుంది. దీంతో అది తిరుగులేనిదిగా మారుతుంది. ఆస్తిని ఒకసారి వక్ఫ్‌గా ప్రకటించినట్లయితే ఇక దానికి ఎదురు లేదు. వక్ఫ్ ఆస్తుల నిర్వహణకు ప్రతి రాష్ట్రంలో వక్ఫ్ బోర్డును ఏర్పాటు చేశారు. వక్ఫ్ చట్టం 1954లో ఆమోదించబడింది. 1995లో వక్ఫ్ చట్టాన్ని సవరించడం ద్వారా వక్ఫ్ బోర్డుకు అపరిమిత అధికారాలు కల్పించారు. 2013లో వక్ఫ్ చట్టాన్ని సవరించారు. ఏ కోర్టులోనూ సవాలు చేయలేని, ఎవరి ఆస్తులనైనా స్వాధీనం చేసుకునేందుకు వక్ఫ్ బోర్డులకు అపరిమిత హక్కులు కల్పించారు. సరళంగా చెప్పాలంటే.. ముస్లిం ఛారిటీ పేరుతో ఆస్తిని క్లెయిమ్ చేయడానికి వక్ఫ్ బోర్డుకు అపరిమిత హక్కులు ఉన్నాయి. ఏ ఆస్తినైనా వక్ఫ్ బోర్డు తమదని అనుకుంటే.. ఆ ఆస్తికి సంబంధించిన యజమానికి కోర్టుకు వెళ్లినా లాభం లేదు. ఎందుకంటే కోర్టు వక్ఫ్ బోర్డు విషయంలో కోర్టు జోక్యం చేసుకోకుండా ప్రత్యేక చట్టం రూపొందించారు.15 ఏళ్లలో యూపీఏ ప్రభుత్వంలో చేసిన సవరణల వల్లే వక్ఫ్ బోర్డు ప్రైవేట్ ఆస్తుల నుంచి ప్రభుత్వ భూమి వరకు, గుడి భూముల నుంచి గురుకుల వరకు భూ మాఫియాలా ప్రవర్తిస్తోందని ఆరోపణలున్నాయి. నేడు దేశంలో 30 వక్ఫ్ బోర్డులు ఉన్నాయి. అవి ఇప్పటివరకు ఆస్తులు, దేవాలయాల భూములను ఆక్రమించాయి. తమిళనాడులోని వక్ఫ్ బోర్డు తాజాగా ఓ గ్రామం మొత్తం తమదేనంటూ ప్రకటించడం గ్రామస్థులను దిగ్భ్రాంతికి గురి చేసింది. గ్రామంలో 1500 సంవత్సరాల పురాతన హిందూ దేవాలయం కూడా ఉంది. 1400 ఏళ్ల నాటి మత బోర్డు 1500 ఏళ్ల నాటి గుడిపై ఆరోపణలు చేయడం నిజంగా హాస్యాస్పదం. ఇదే కాకుండా.. హర్యానాలోని యమునానగర్ జిల్లా జత్లానా గ్రామంలో గురుద్వారా (సిక్కు దేవాలయం) ఉన్న భూమిని వక్ఫ్‌కు బదిలీ చేసినప్పుడు వక్ఫ్ శక్తి కనిపించింది. ఈ భూమిలో ఏ ముస్లిం నివాసం లేదా మసీదు ఉనికిలో ఉన్నట్లు చరిత్ర లేదు. నవంబర్ 2021లో.. మొఘలిసరలోని సూరత్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయాన్ని వక్ఫ్ ఆస్తిగా ప్రకటించారు. ఇచ్చిన వాదన ఏమిటంటే.. షాజహాన్ హయాంలో చక్రవర్తి తన కుమార్తెకు వక్ఫ్ ఆస్తిగా విరాళంగా ఇచ్చాడని తెలిపింది. దాదాపు 400 సంవత్సరాల తరువాత కూడా ఈ వాదనను సమర్థించవచ్చు. ఎందుకంటే వక్ఫ్ కు అలాంటి చట్టం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం మార్చి 2014లో లోక్‌సభకు ముందు ఢిల్లీ వక్ఫ్ బోర్డుకు దేశ రాజధానిలోని 123 ప్రధాన ఆస్తులను బహుమతిగా ఇచ్చింది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ నేషనల్ వక్ఫ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్‌ను 2014లో ప్రారంభించిన సందర్భంగా చెప్పారు. ముస్లిం సమాజం యొక్క సామాజిక-ఆర్థిక అభివృద్ధి, ప్రయోజనం కోసం వక్ఫ్ బోర్డును ఉపయోగించవచ్చు.

వక్ఫ్ బోర్డు ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయి..?

వాస్తవానికి, వక్ఫ్ భారతదేశం అంతటా దాదాపు 52,000 ఆస్తులను కలిగి ఉంది. 2009 నాటికి.. 4 లక్షల ఎకరాల్లో విస్తరించి ఉన్న 300,000 రిజిస్టర్డ్ వక్ఫ్ ఆస్తులు ఉన్నాయి. గత 15 ఏళ్లలో ఇది రెట్టింపు అయింది. ప్రస్తుతం వక్ఫ్ బోర్డుల వద్ద 9 లక్షల 40 వేల ఎకరాల్లో సుమారు 8 లక్షల 72 వేల 321 స్థిరాస్తులు ఉన్నాయి. 16,713 చరాస్తులు ఉన్నాయని, వీటి అంచనా విలువ రూ.1.2 లక్షల కోట్లు ఉంటుందని అంచనా. ఈ ఆస్తులు వివిధ రాష్ట్ర వక్ఫ్ బోర్డులచే నిర్వహించబడతాయి. వాటి వివరాలు వక్ఫ్ అసెట్స్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ఆఫ్ ఇండియా పోర్టల్‌లో నమోదు చేయబడ్డాయి. వక్ఫ్ బోర్డు సాయుధ దళాలు, భారతీయ రైల్వేల తర్వాత భారతదేశంలో మూడవ అతిపెద్ద భూ యజమానిగా ఉంది. యూపీలో అత్యధిక సంఖ్యలో వక్ఫ్ ఆస్తులు ఉన్నాయి. యూపీలో సున్నీ బోర్డుకు మొత్తం 2 లక్షల 10 వేల 239 ఆస్తులు ఉండగా, షియా బోర్డుకు 15 వేల 386 ఆస్తులున్నాయి. ప్రతి సంవత్సరం వేల మంది వ్యక్తులు వక్ఫ్ రూపంలో బోర్డుకు ఆస్తిని విరాళంగా ఇస్తారు. ఇది దాని సంపదను పెంచుతూనే ఉంటుంది.

# తెలంగాణలో ఉపఎన్నికలు తప్పవు... త్వరలో సుప్రీంకోర్టులో పిటిషన్ వేస్తాం

మొదటి పేజి తరువాయి

హైదరాబాద్ : తెలంగాణలో ఉపఎన్నికలు తప్పవని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ జోస్యం చెప్పారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు తప్పదన్నారు. పార్టీ ఫిరాయింపులపై తమ పార్టీ ఢిల్లీలో న్యాయపోరాటం చేస్తుందన్నారు. రాజ్యాంగ నిపుణులతో పార్టీ సీనియర్ ప్రతినిధుల బృందం సమావేశమైనట్లు తెలిపారు. త్వరలో సుప్రీంకోర్టులో పార్టీ తరఫున పిటిషన్ వేస్తామన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ప్రజాక్షేత్రంలో బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈ మేరకు ఆయన సోమవారం ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత విషయంలో న్యాయపరమైన చర్యలు తీసుకునేందుకు బీఆర్ఎస్ ప్రయత్నాలు ముమ్మరం చేసిందని ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు. ఢిల్లీలోని పలువురు ప్రముఖ న్యాయ కోవిదులతో తన ఆధ్వర్యంలో పార్టీ బృందం చర్చలు జరిపిందన్నారు. అటు రాజ్యాంగ నిపుణులతోనూ ఈ రోజు పార్టీ ప్రతినిధి బృందం సమావేశమైందని వెల్లడించారు. ఇప్పటికే పార్టీ ఫిరాయింపుల విషయంలో మణిపూర్‌కు సంబంధించి సుప్రీంకోర్టు పలు తీర్పులు ఇచ్చిందని రాజ్యాంగ నిపుణులు ఆర్యమా సుందరం తమ పార్టీ బృందానికి తెలిపారని వెల్లడించారు. గతంలో మాదిరిగా అనర్హత వేటు విషయంలో సుదీర్ఘ కాలం పాటు నిర్ణయం తీసుకోకుండా స్పీకర్ ఈ అంశాన్ని నాన్చలేరన్నారు. ఈ సందర్భంగా ముగ్గురు ఎమ్మెల్యేల అనర్హత వేటుకు సంబంధించి హైకోర్టులో వేసిన పిటిషన్‌తో పాటు, పార్టీ మారిన ఎమ్మెల్యేల పైనా స్పీకర్‌కు చేసిన ఫిర్యాదు విషయాన్ని, వాటికి సంబంధించిన పత్రాలను న్యాయ నిపుణులకు బీఆర్ఎస్ నేతలు అందించారు. ఈ విషయంలో ప్రస్తుతం సుప్రీంకోర్టు మార్గదర్శకాలు స్పష్టంగా ఉన్నందున హైకోర్టు కూడా ఎక్కువ కాలం వాయిదా వేసే అవకాశం ఉండదని న్యాయ నిపుణులు వెల్లడించారు. హైకోర్టు నిర్ణయం త్వరగా ప్రకటించకుంటే సుప్రీంకోర్టుకు వెళ్లే అవకాశం ఉందన్నారు. సుప్రీంకోర్టు తీర్పులతో పాటు న్యాయకోవిదులు, రాజ్యాంగ నిపుణులు చెబుతున్న సలహాలు, సూచనల మేరకు న్యాయపోరాటం కొనసాగిస్తామని కేటీఆర్ స్పష్టం చేశారు. త్వరలోనే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామన్నారు. హైకోర్టు లేదా సుప్రీంకోర్టు ద్వారా నెల రోజుల్లో పార్టీ మారిన ఎమ్మెలపై అనర్హత వేటు అంశం తేలిపోతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.ల్యే ఒకవైపు జాతీయస్థాయిలో



పార్టీ ఫిరాయింపుల పైన సుద్దపూస ముచ్చట్లు చెబుతూ తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీసేలా కాంగ్రెస్ పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తోందని కేటీఆర్ మండిపడ్డారు. త్వరలో కోర్టుల సహాయంతో కాంగ్రెస్‌కు సరైన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

## కలెక్టర్ల సమావేశం పెట్టి మరీ ప్రజావేదికను కూల్చేశారు..
## కలెక్టర్ల సమావేశంలో చంద్రబాబు

అమరావతి : 'ప్రజావేదిక' కూల్చివేతతో గత ప్రభుత్వ విధ్వంసం మొదలైందని ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వ్యాఖ్యానించారు. అమరావతిలో జరుగుతున్న కలెక్టర్ల సమావేశంలో మాట్లాడుతూ ఆయనీ వ్యాఖ్యలు చేశారు. కలెక్టర్లతో సమావేశం పెట్టి మరీ వేదికను కూల్చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వ అకృత్యాలను భరించలేకే ఎన్నికల్లో ప్రజలు వారికి గుణపాఠం చెప్పారని పేర్కొన్నారు. గత ఐదేళ్లలో వైసీపీ నాయకులు రాష్ట్రంలోని అన్ని రంగాలను దోచుకున్నారని విమర్శించారు. గత ప్రభుత్వంలో చూసిన విధ్వంసం, బెదిరింపులు తమ ప్రభుత్వంలో ఉండవని స్పష్టం చేశారు. చిన్నచిన్న తప్పులంటే సరిచేయవచ్చని, కానీ విధ్వంసమైన రాష్ట్రాన్ని పునర్నిర్మించాలంటే మాత్రం చాలా కష్టపడాల్సి ఉంటుందని అన్నారు. ప్రపంచంలో అత్యధిక ఆదాయం సంపాదించేది భారతీయులేనని, అందులోనూ 33 శాతం తెలుగువారే ఉన్నారని పేర్కొన్నారు. చరిత్రలో ఎన్నడూ లేనంతగా ప్రజలు తమను గెలిపించారని, వారికి ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రాన్ని బాగు చేస్తామని చెప్పారు. ఇకపై ప్రతి మూడు నెలలకు ఒకసారి కలెక్టర్లతో కాన్ఫరెన్స్ నిర్వహిస్తామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ఇకపై ఎప్పటికప్పుడు లక్ష్యాలను నిర్దేశించుకుని ముందుకు వెళ్తుందని, నేటి కలెక్టర్ల సమావేశం చరిత్రను తిరగరాయబోతోందని పేర్కొన్నారు. తాను కూడా ఇకపై సమయపాలన పాటిస్తానని, తన పనితీరుపైనా రివ్యూ ఉంటుందని చంద్రబాబు తెలిపారు.

## ఇదేనా ఇందిరమ్మ పాలన అంటే?

మొదటి పేజి తరువాయి



దళిత మహిళపై దాష్టీకం చేశారని ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. 'దళిత మహిళపై ఇంత దాష్టీకమా? ఇదేనా ఇందిరమ్మ పాలన? ఇదేనా ప్రజాపాలన? దొంగతనం ఒప్పుకోవాలంటూ థర్డ్ డిగ్రీ పయో గిస్తారా? మహిళ అని కూడా చూడకుండా ఇంత అమానవీయంగా ప్రవర్తిస్తారా? నిక్కర్ తొడిగి, బూటు కాళ్లతో తన్నటమా..! ఇంత కర్కశత్వమా... సిగ్గు సిగ్గు..! కొడుకు ముందే చిత్ర హింసలా?' అంటూ మండిపడ్డారు. రక్షించాల్సిన పోలీసులతోనే రక్షణ లేని పరిస్థితి నెలకొందన్నారు. ఈ రాష్ట్రంలో అసలేం జరుగుతోందని ప్రశ్నించారు. మహిళలంటే ఇంత చిన్నచూపా..! ఓ వైపు మహిళలపై అత్యాచారాలు, అవమానాలు మరోవైపు దాడులు, దాష్టీకాలు..! యథా రాజా తథా ప్రజా అన్నట్లు పాలన ఉందన్నారు. ముఖ్యమంత్రే స్వయంగా ఆడబిడ్డలను అవమానిస్తుంటే.. పోలీసులు కూడా తామేమీ తక్కువ కాదన్నట్టు వ్యవహరిస్తున్నారన్నారు. ఆడబిడ్డలపై లాఠీఛార్జీలు, దాడులకు తెగబడుతున్నారని విమర్శించారు. ఈ ప్రభుత్వానికి ఆడబిడ్డల ఉసురు మంచిది కాదని హెచ్చరించారు. వాళ్లను గౌరవించకపోయినా ఫర్వాలేదు... దౌర్జన్యాలు మాత్రం చేయకండని విజ్ఞప్తి చేశారు. షాద్‌నగర్‌లో దళిత మహిళపై పోలీసులు వ్యవహరించిన తీరు అత్యంత నీచమని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తోందన్నారు. వెంటనే ఈ దాడికి పాల్పడిన పోలీసులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని... బాధిత మహిళలకు న్యాయం చేయాలని సూచించారు. దళిత వ్యతిరేక.. మహిళా వ్యతిరేక కాంగ్రెస్ సర్కారును తెలంగాణ సమాజం ఎప్పటికీ క్షమించదన్నారు.

## అమెరికాలో మాంద్యం భయాలు..
## కుప్పకూలిన భారత మార్కెట్లు

మొదటి పేజి తరువాయి

తూర్పు ఆసియాలో కమ్ముకున్న యుద్ధ మేఘాలు దేశీయ స్టాక్ మార్కెట్లకు ప్రతికూలంగా మారాయి. గ్లోబల్ మార్కెట్ల ప్రతికూల సంకేతాలతో మదుపర్ల సెంటిమెంట్ బలహీనమైంది. పర్యవసానంగా ఇవాళ (సోమవారం) భారత స్టాక్ మార్కెట్లు తీవ్ర నష్టాల్లో కొనసాగుతున్నాయి. ఆరంభ ట్రేడింగ్‌లో నిఫ్టీ, సెన్సెక్స్ రెండు సూచీలు తీవ్ర నష్టాలను నమోదు చేశాయి. ఆరంభంలోనే బీఎస్ఈ సెన్సెక్స్ 1,500 పాయింట్లకు పైగా నష్టపోయింది. ఉదయం 10 గంటల సమయంలో సెన్సెక్స్ ఏకంగా 1,533.11 పాయింట్లు పతనమై 79,448.84 వద్ద, నిఫ్టీ 463.50 పాయింట్లు నష్టపోయి 24,254.20 వద్ద ట్రేడ్ అవుతున్నాయి. రికార్డు స్థాయిలో కొన్ని వారాల పాటు లాభాల బాటలో పయనించిన మార్కెట్లు ఇవాళ నష్టాల్లోకి జారుకున్నాయి. ఐటీ స్టాక్స్ తీవ్ర నష్టాల్లో కొనసాగుతున్నాయి. సెన్సెక్స్‌పై టాటా మోటార్స్, టాటా స్టీల్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, అదానీ పోర్ట్స్, మారుతీ, రిలయన్స్ ఇండస్ట్రీస్ స్టాక్స్ భారీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. కాగా సన్ ఫార్మా, హిందుస్థాన్ యూనిలీవర్ షేర్లు పాజిటివ్‌గా ట్రేడ్ అవుతున్నాయి. ఈక్విటీ మార్కెట్లతో పాటు దేశీయ కరెన్సీ రూపాయి విలువ కూడా గణనీయంగా పతనమైంది. అమెరికా డాలర్‌తో పోలిస్తే 83.80కి దిగజారి ఆల్ టైమ్ కనిష్ఠ స్థాయిలో కొనసాగుతోంది. అమెరికా ఆర్థిక వ్యవస్థ గణాంకాలు అంచనాలను అందుకోలేకపోయాయి. జులై నెలలో అమెరికాలో ఉద్యోగాల వృద్ధి ఊహించిన దాని కంటే చాలా అధికంగా మందగించింది. దీంతో ఆర్థిక మందగమనం తప్పదనే భయాలు మరింత పెరిగాయి. ఈ ప్రభావం ప్రపంచ ఈక్విటీ మార్కెట్లపై పడవచ్చనే విశ్లేషణలు గ్లోబల్ మార్కెట్లను కుంగదీశాయి. ఈ ప్రభావం దేశీయ మార్కెట్లపై పడింది. మరోవైపు ఇజ్రాయెల్- ఇరాన్, హిజ్బుల్లా మధ్య నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు కూడా మార్కెట్లను భయపెడుతున్నాయి.

## మీకు కావాల్సింది ఇచ్చే బాధ్యత నాది... తెలంగాణకు రండి

హైదరాబాద్ : ఎన్నారైలు తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టాలని, మీకు ఏది కావాలన్నా ఏర్పాటు చేసే బాధ్యత తనదేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. అమెరికాలో తొలి రోజు పర్యటనలో భాగంగా న్యూజెర్సీలో ప్రవాస భారతీయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... పుట్టినగడ్డ రుణం తీర్చుకోవడానికి పెట్టుబడులతో రావాలని ప్రవాస తెలంగాణ, తెలుగు వారికి ఆయన పిలుపునిచ్చారు. ఎన్నారైలు ధైర్యంగా తెలంగాణకు వచ్చి పెట్టుబడులు పెట్టాలన్నారు. ప్రజాప్రభుత్వం, ప్రజా పాలనపై విశ్వాసం ఉంచి రాష్ట్రానికి పెట్టుబడులతో రావాలని ఎన్నారైలను కోరారు. పెట్టిన ప్రతి రూపాయికి ప్రతిఫలం వచ్చేలా ప్రభుత్వ విధానాలు ఉంటాయని హామీ ఇచ్చారు. ఇన్వెస్టర్ ఫ్రెండ్లీ ప్రభుత్వంగా తెలంగాణ ప్రభుత్వం ఉందన్నారు. అమెరికాకు మీరే ఆయువు పట్టు... ఇక తెలంగాణకూ రండి అని ఆహ్వానించారు. ఈ మేరకు రేవంత్ రెడ్డి తన తొలి రోజు పర్యటనపై ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. తాను న్యూజెర్సీలో ఎన్నారైలతో భేటీ అయినట్లు చెప్పారు. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలంగాణలో పెట్టుబడులకు అవకాశాలు, బ్యాగరికంచె వద్ద నిర్మించబోతున్న కొత్త నగర నిర్మాణం, మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి, రాష్ట్రంలో అమలవుతోన్న సంక్షేమం తదితర అంశాలపై ఎన్నారైలతో ముచ్చటించినట్లు చెప్పారు. ప్రవాస భారతీయులకు పెట్టుబడులపై హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# తల్లిపాలు బిడ్డకు అమృతం

## ఘనంగా తల్లిపాల వారోత్సవాలు






నాగర్ కర్నూల్, వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా సోమవారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన తల్లిపాల వారోత్సవాలు వనపర్తి జిల్లా నాగర్ కర్నూల్ జిల్లాలో మహిళా స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రాలలో ఘనంగా వారోత్సవాలు నిర్వహించారు, వనపర్తి జిల్లా పరిధిలోని నాగవరం అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలను అంగన్వాడి టీచర్లు కే, ఇందిరా, పి జ్యోతి, ఎం సుదర్శనమ్మ, తోపాటు ఆ గ్రామ ఏఎన్ఎం, ఆశా వర్కర్లు గర్భిణీ స్త్రీలు బాలింతలు అధిక సంఖ్యలో హాజరయ్యారు, ఈ తల్లిపాల వారోత్సవాలు సందర్భంగా అంగన్వాడి టీచర్లు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు ఒకటి నుంచి ఏడు వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తున్న నేపథ్యంలో అందులో భాగంగా అంగన్వాడి కేంద్రాలలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహిస్తూ తల్లిపాల అవశ్యకత గురించి మహిళలకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు, తల్లిపాలలో ఉన్న పోషకాలు వాటి విలువలు పసిపిల్లలకు రాబోయే తరాలకు ఎలాంటి అంటువ్యాధులు సోకకుండా తల్లిపాల యొక్క విశిష్టతను వివరించారు, అంతేకాక తల్లిపాలు బిడ్డకు శ్రేష్టం ఆరు నెలల పాటు ప్రతి గర్భిణీ స్త్రీ తమ పుట్టిన బిడ్డకు తల్లిపాలు తాపించాలని కోరారు, డబ్బా పాలు వద్దు తల్లి పాలు ముద్దు అనే నినాదాన్ని గర్భిణీ స్త్రీలకు బాలింతలకు వివరించారు నవ మాసాలు మోసి బిడ్డను కనిపించేందుకు తల్లి పాత్ర ఎంతో కీలకమైందని ఇందుకోసం ప్రతి తల్లి కూడా తమకు పుట్టపోయే బిడ్డకు ముర్రుపాలతో పాటు ఆరు నెలల పాటు తల్లిపాలు తాపించాలని మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులు అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఆయా గ్రామాలలోని ఏఎన్ఎంలు మహిళలను చైతన్యం చేయడంలో నిమగ్నమయ్యారు,

# వనపర్తిలో స్వచ్ఛధనం- పచ్చదనం

## మొక్కలు నాటిన చిన్నారెడ్డి !!





నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛ ధనం, పచ్చదనం కార్యక్రమం లో భాగంగా సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి , వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి జిల్లా అదనపు కలెక్టర్, పోలీస్ ఉన్నత అధికారులు పాల్గొని మొక్కలు నాటారు, ఈ సందర్భంగా రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 5 రోజుల స్వచ్ఛధనం -పచ్చధనం కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామని అన్నారు, ఇందుకోసం ప్రతి ఒక్కరు వివిధ ప్రభుత్వల శాఖల అధికారులు ప్రజలు, విద్యార్థులు ప్రతి ఒక్కరు ఒక్క మొక్కను నాటాలని ఆయన పిలుపునిచ్చారు, ఒకప్పుడు వనపర్తి చుట్టూ వేల ఎకరాలలో అడవి ఉండేది ఇపుడు అంతరిచిపోయింది. తెలంగాణ రాష్ట్రంలో అటవీ విస్తిరణ శాతం తక్కువ ఉండడం వల్ల వర్షపాతం చాలా తక్కువగా ఉంది కావున మొక్కలను నాటి విస్తీర్ణ శాతం పెంచినట్లయితే వర్షపాతం బాగుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమం సందర్భంగా చిన్నారెడ్డి మహిళా సంఘాల మహిళలు కలవడం జరిగింది, వారిని ఉద్దేశించి రాష్ట్ర ప్రభుత్వం క్యాంటీన్ మహిళా సంఘాలకు కేటాయిస్తుందని చిన్నారెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో %ాదీజ% సెల్ అధ్యక్షులు కోట్ల రవి, ఫిషరీస్ చైర్మన్ నందిమల్ల యాదయ్య, మాజీ పట్టణ అధ్యక్షులు కిరణ్ కుమార్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బి కృష్ణ,సమద్, దివాకర్, రోహిత్,చెన్నా రాములు,కోళ్ల వెంకటేష్, రాగి వేణు,మండల అధ్యక్షులు నారాయణ,ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి,సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సత్యారెడ్డి,బాబా,జానంపేట నాగరాజు, అబ్దుల్లా,వెంకటేశ్వర్ రెడ్డి, సిరివాటి సురేష్, సహదేవుడు, గోవర్ధన్,దాసరాజుల భాస్కర్,గడ్డం వినోద్, నరసింహ,మిద్దె శ్రీకాంత్, ఆవుల చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, కుమార్,నాగార్జున,చరణ్, రవి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనము -పచ్చదనము కార్యక్రమాం



మెట్టుపల్లి (గౌతమ్ న్యూస్): మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛదనము పచ్చదనం కార్యక్రమాన్ని సోమవారం రోజు నా మెట్పల్లి పట్టణంలో మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి రాణావేణి సుజాత సత్య నారాయణ ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి రానావేణి సుజాత సత్యనారాయణ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వము స్వచ్ఛదనము పచ్చదనం కార్యక్రమం ప్రారంభించడం చాలా మంచి కార్యక్రమాన్ని ఇది ప్రజలు గ్రహించాలని మన ఇంటిని మనమే శుభ్రం చేసుకునే విధంగా మన ఇంటి పరిసరాలలో ఆశుభ్రమైన వస్తువులలో నీరు ఉన్న తొలగించాలని ఇంటి పరిసరాల లో ఇంటిలో చెత్తాచెదారాలు లేకుండా తొలగించి ప్రతి ఒక్కరూ వారి వారి ఇంటి స్వచ్ఛదనము కార్యక్రమంలో పాల్గొని దోమల బెడద లేకుండా చేయాలని దోమల ద్వారా డెంగు మలేరియా జరాలు విషపూరితమైన రోగాలు వస్తునాయని రాకుండా ఉండాలంటే దీనికి మనం స్వచ్ఛదనం



పచ్చదన కార్యక్రమంలో పరిశుభ్రత మన ఇంటి పరిశ్రమ ఉంచుకోవాలని అన్నారు. పట్టణ ప్రజలకు వీధి కుక్కల బెడద మరియు అన్ని గృహాల నుండి తడి చెత్త పొడి చెత్తను వేరు చేయమని మరియు కంపోస్ట్ ఉత్పత్తిని చేయాలని మరియు వీధులు మరియు బహిరంగ ప్రదేశంలో శుభ్రం ఉంచుకోవాలని మరియు ఇంటింటికి ముక్కలు నాటాలని పర్యావరణాన్ని పరిరక్షించాలని సూచించడం జరిగింది. ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించడానికి మరియు కాటన్ సంచులను లేదా గోన సంచులను వాడాలని అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి రానా వేణి సుజాత సత్య నారాయణ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు కమిషనర్ టి మోహన్ కౌన్సిలర్స్ భీమనాతి భవాని సత్యనారాయణ, ఓజ్జల బుచ్చిరెడ్డి, అంగడి పురుషోత్తం, డి ఈ టౌన్ ప్లాన్ ఆఫీసర్ , ఆర్ ఐ, హెల్త్ అసిస్టెంట్, మెప్మా టిఎంసి,, ఆర్ పి లు , అంగన్వాడీలు ఆశ వర్కర్లు మరియు వార్డ్ ఆఫీసర్లు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రామవరం లో స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో పాల్గొన్న

## జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా ఈ రోజు కలెక్టర్ జితేష్ వి పాటిల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం సింగరేణి కార్మిక ప్రాంతం రామవరం పట్టణంలోని 6వ వార్డులోని ప్రియ బార్ షాప్ పక్కన చాలా రోజులుగా చెట్ల పొదలతో నిండిపోయి ఉన్న ఖాళీ ప్రదేశాన్ని స్వయంగా కలెక్టర్ , కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ శేషాంజ స్వామి, మున్సిపల్ మేనేజర్ ప్రసాద్, మున్సిపల్ డి ఈ, సింగరేణి ఏజిఎం రామకృష్ణ మరియు మునిసిపల్, సింగరేణి పారిశుద్ధ్య సిబ్బందితో పాటు, వార్డు ప్రజలు కూడా స్వచ్ఛందంగా పాల్గొని శుభ్రం చేయడం జరిగింది. ఇంత చక్కటి స్పందనతో, సామాజిక స్పృహతో స్వచ్ఛందంగా పాల్గొనేలా వార్డు ప్రజలలో చైతన్యం కలిగిస్తున్న మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి ని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు మోయునుద్దీన్, షెమ్మి, రాజు, కాజా, తదితరులు పాల్గొన్నారు.

# జూరాల లో కృష్ణమ్మ పరవళ్ళు

## నిండిన రిజర్వాయర్లు

## వ్యవసాయానికి పుష్కలంగా సాగునీరు



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): గత కొంతకాలం నుంచి ఎగువన కురుస్తున్న వర్షాల వల్ల కర్ణాటక రాష్ట్రంలోని ఆల్మట్టి డ్యాం నుంచి గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదలడంతో జోగులంబగద్వాల జిల్లాలోని జూరాల ప్రాజెక్టులో కృష్ణమ్మ పరవళ్ళు తొక్కుతుంది, వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో సకాలంలో రాష్ట్రంలో వర్షాలు అనుకున్నంత మేర పడకపోవడం వల్ల ఎగువ రాష్ట్రం కర్ణాటక నుంచి భారీ వర్షాల మూలంగా తెలంగాణ రాష్ట్రంలోని జూరాల ప్రాజెక్టు నుంచి మొదలైన కృష్ణమ్మ గలగల పారుతూ బీచుపల్లి మీదగా కొల్లాపూర్ సోమశిల నుంచి శ్రీశైలం ప్రాజెక్టు నిండుకుండగా మారడంతో అక్కడి నుంచి నీటిని దిగువకు వదలడం వల్ల నాగార్జునసాగర్ డ్యాం కూడా చివరకు గేట్లు ఎత్తే పరిస్థితి వచ్చింది, ప్రాజెక్టులు రిజర్వాయర్లు నిండుకుండల్లాగా కనిపిస్తున్నాయి, జూరాల ప్రాజెక్టులో పూర్తిస్థాయి నీటిమట్టం 9.65 టీఎంసీల కాగా ప్రస్తుతం వీటిని సామర్థ్యం 8. 836 టీఎంసీలు నీరు ప్రాజెక్టులు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు, ఇక్కడి నుంచి



దిగువకు జూరాల ప్రాజెక్టు గేట్లు ఎత్తి నీటిని వదలడం వల్ల కొల్లాపూర్ నియోజక వర్గంలోని మాత్మ గాంధీ ఎత్తిపోతల పథకం కె ఎల్ ఐ ప్రాజెక్టులో నీరు వచ్చి చేరింది, కొల్లాపూర్ సమీపంలోని ఎల్లూరు రేగుమను గడ్డ దగ్గర నిర్మించిన కల్వకుర్తి ఎత్తిపోతల పథకం శ్రీశైలం బ్యాక్ వాటర్ వెనక జలాలను లిఫ్ట్ కెనాల్ ద్వారా గ్రావిటీతో 100 కిలోమీటర్ల కాలవల ద్వారా కొల్లాపూర్ నియోజక వర్గం తో పాటు అచ్చంపేట, కల్వకుర్తి, వనపర్తి, నాగర్ కర్నూల్ ,జడ్చర్ల, నియోజకవర్గం లోని 300 గ్రామాలకు దాదాపు నాలుగు లక్షల ఎకరాలకు సాగును అందించే బృహత్తరపైన ఈ ప్రాజెక్టు ద్వారా నీటిపారుదల శాఖ అధికారులు నీటిని విడుదల చేస్తున్నారు, కల్వకుర్తి ఎత్తిపోతల పథకం లో భాగంగా శ్రీశైలం వెనక జలాలను తరలిస్తూ ప్రాజెక్టు నుంచి మూడు స్టేజీలలో 258 మీటర్ల ఎత్తుకు 4000 క్యూసెక్కుల నీరును పంపించేస్తున్నారు, అంతేకాక ఈ ప్రాజెక్టు కింద మూడు లిఫ్టులు పనిచేస్తున్నాయి మొదటి లిఫ్టు ఎల్లూరు రేగుమను గడ్డ దగ్గర ఉండగా రెండవ లిఫ్టు పెద్దకొత్తపల్లి మండలం జొన్నలప్పగూడ గ్రామ సమీపంలో నిర్మించారు, మూడవ లిఫ్టు నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని గుడిపల్లి గ్రామ సమీపంలో నిర్మించారు, లిఫ్ట్ 1 లిఫ్ట్ 2, లో మూడు పంపులు పనిచేస్తుండగా లిఫ్ట్ 3 లో 5 పంపులు పనిచేస్తున్నాయి, 800 క్యూసెక్కుల నీరును ఎత్తిపోస్తూ ఎల్లూరు లిఫ్టులో 0.35 టి ఎం సి లు సింగోటం లిఫ్టు నుంచి టీఎంసీల నీటిని జొన్నల బొగడ గ్రామంలోని లిఫ్టు 2 లోకి 2.14 టీఎంసీలు నీటి సామర్థ్యం గల జొన్నల పొగడ రిజర్వాయర్కు తరలిస్తున్నారు, లిఫ్ట్ 3 గుడిపల్లి రిజర్వాయర్కు 0.98 పిఎంసిల నీటిని నింపుతున్నారు, ఈ విధంగా కొల్లాపూర్ నియోజక వర్గంతో పాటు అచ్చంపేట, నాగర్ కర్నూల్, కల్వకుర్తి, జడ్చర్ల నియోజకవర్గాలలో వ్యవసాయ భూములు



సస్యశ్యామలంగా కనిపిస్తున్నాయి, జోగులమ్మ గద్వాల జిల్లాలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు కింద అల్లంపూర్ గద్వాల, వనపర్తి, దేవరకద్ర, మక్తల్, తదితర నియోజకవర్గాలలో సాగునీరు పుష్కలంగా అందుతుంది, కానీ ప్రాజెక్టులో నీటిమట్టం పెరిగిపోయినప్పటికీ సాగునీటి ప్రాజెక్టు అధికారుల నిర్లక్ష్యం మూలంగా గత కొన్ని సంవత్సరాల నుంచి రిజర్వాయర్ మరియు ప్రాజెక్టుల్లో వండ్రు మట్టి నిండిపోయిందని పూడిక తీయకపోవడం మూలంగా ప్రాజెక్టులు శిథిలావస్థకు చేరుకుంటున్నాయని రైతులు ఆందోళన చేస్తున్నారు, అంతేకాక రిజర్వాయర్ ,ప్రాజెక్టుల కింద వ్యవసాయ భూములకు సాగునీరు అందించే డిస్ట్రిబ్యూటర్ కెనాల్, రిజ్జు కెనాల్ కంపచెట్లతో



కూలిపోయే ప్రమాదంలో ఉన్నాయని కాలువలకు లెవలింగ్ పనులు చేపట్టడంలో భారీ సాగునీటి ప్రాజెక్టు శాఖ అధికారులు ప్రభుత్వం దూరంగా విఫలమైందని రైతులు విమర్శిస్తున్నారు, మాత్మ గాంధీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం, ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు, కోయిల్ సాగర్, నెట్టెంపాడు, సరళ సాగర్, తదితర ప్రాజెక్టుల కింద వ్యవసాయ పొలాలకు నీటిని తరఫరా చేసే కెనాల్ కాలువలు అద్వానంగా అస్తవ్యస్తంగా నీటి సరఫరాలో అంతరాయం కలిగిస్తున్నాయని రైతులు అంటున్నారు, వర్షాకాలం కంటే ముందే ఎండాకాలంలో ప్రాజెక్టుల కింద రిజర్వాయర్ల కింద కాలువల నిర్మాణ పనులు ఎందుకు చేపట్టలేదని పలువురు ప్రశ్నిస్తున్నారు, ఇప్పటికైనా కాలువల మరమత్ పనులను వెంటనే చేపట్టాలని కూలిపోయే ప్రమాదంలో ఉన్న కెనాల్ చుట్టుముట్టు లెవలింగ్ పనులు చేపట్టాలని రైతులకు డిమాండ్ చేస్తున్నారు,

# 'స్వచ్ఛదనం-పచ్ఛదనం'తోనే మానవాళికి మనుగడ

## ప్రభుత్వ కార్యక్రమాన్ని పండువలా జరపాలి.

## కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : 'స్వచ్ఛదనం, పచ్ఛదనం'తోనే సమస్త మానవాళికి మెరుగైన మనుగడ సాధ్యమవుతుందని, కలుషిత వాతరవారంతోనే విపత్కర పరిస్థితులు, ప్రకృతి విపత్తులు ఏర్పడి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'స్వ 'స్వచ్ఛదనం-పచ్ఛదనం'కార్యక్రమాన్ని లక్ష్మీదేవిపల్లి మండలం, శ్రీనగర్ కాలనీలో సోమవారం అయన ప్రారంభించారు. గ్రామంలో మొక్కలు నాటిన అనంతరం శ్రమదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటైన ప్రారంభోత్సవ సభలో కూనంనేని మాట్లాడుతూ మొక్కలు నాటడం, పరిసరాలను పరిశుభ్రం చేయడం కేవలం ప్రభుత్వ కార్యక్రమంగానే భావించోద్దని, ప్రతి ఒక్కరు భాద్యత తీసుకుంటే పచ్ఛదనం, స్వచ్ఛదనం కల సాకారం అవుతుందన్నారు. కొద్దిరోజులకు కార్యక్రమాన్ని పరిమితం చేయడం వల్ల ఆశించిన లక్ష్యాలకు చేరుకోలేమని, నిత్య ప్రక్రియగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించుకోవాలన్నారు. చెట్లు నరకడం వళ్ళ వచ్చే ఇబ్బందులపై, ప్రధానంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఎంపిడివో చలపతిరావు, ఎంపివో శ్రీనివాసరావు, ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ ఏ ఈ వెంకటస్వామి, సిపిఐ జిల్లా కార్యదర్శి, కొత్తగూడెం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ కె సాబీర్ పాషా, ఎంపిటిసి కోళ్ల పద్మ, మాజీ ఉప ససర్పంచులు లగడపాటి రమేష్, చింత నాగమణి, స్థానికులు తాళ్లూరి వెంకటేశ్వర్ రావు, పూనెం శ్రీనివాస్, వట్టి సాంబశివరావు, నేరెళ్ల రమేష్, ఆఫ్జల్, గౌస్ పాషా, అన్వర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ టెక్నషియన్స్ ఫోర్మన్ కార్మికులకు న్యాయం చేయండి

## గని మేనేజర్ కు గుర్తింపు సంఘం, ఏఐటియుసి నాయకుల మెమొరాండం.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కొత్తగూడెం ఏరియా లో ఏళ్లుగా సింగరేణి బొగ్గు గనిలో అనారోగ్య సమస్యలతో బాధపడుతూ,వృత్తిలో అనేక ఆటంకాలను అధిగమించి సింగరేణి అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమించి పనిచేసిన సీనియర్ టెక్నీషియన్లు ఫోర్మన్ లను కాదని జూనియర్ లకు ప్రాధాన్యతను ఇచ్చి వారికి డిప్యూటేషన్ల మీద సర్ఫేస్ లో ఇవ్వడం తమను మానసికంగా కలచివేస్తుంది అని పివీకే 5షాఫ్ట్ గని కార్మికులు తమకు న్యాయం చేయాలని గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ నాయకుల వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. దీనికి స్పందించిన గుర్తింపు సంఘం ఏఐటీయూసీ కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ కార్యదర్శి జక్కుల గట్టయ్య, పీ వీ కే గని పిట్ కార్యదర్శి హుమాయూన్ ఆధ్వర్యంలో టెక్నీషియన్ లను సమావేశపరిచి వారి అభిప్రాయాలు తీసుకోవడం జరిగింది అనంతరం సర్ఫెస్ డిప్యూటేషన్ లలో సీనియారిటీ ప్రకారం బదిలీలు చేసి వివిధ అనారోగ్య సమస్యల వల్ల బాధపడుతున్న సీనియర్ కార్మికులకు న్యాయం చేయవలసిందిగా కోరుతూ గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్ మరియు పిట్ ఇంజినీర్ శ్రీనివాసరావు కి టెక్నీషియన్ ల సమక్షం లో మెమొరాండం అందించారు. గని మేనేజర్ పాలడుగు శ్రీనివాస్ మాట్లాడుతూ తప్పకుండా సీనియారిటీ ప్రకారమే డిప్యూటేషన్ పంపిస్తాము అని సీనియారిటీ కార్మికుల పేర్లు కూడా నోటీసు బోర్డులో వేస్తామని లిస్టులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తమ దృష్టి కి తీసుకురావాలని కోరారు. కార్యక్రమం లో గుర్తింపు సంఘం కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ కత్తర్ల రాములు, పిట్ వైస్ ప్రెసిడెంట్ ఏస్.నాగేశ్వరరావు, ఓవర్మన్ అనిల్, ఏరియా వర్క్ షాప్ పిట్ కార్యదర్శి మధు కృష్ణ, పి వి కె టెక్నీషియన్ ఇన్చార్జి బి వి రమణ మరియు టెక్నీషియన్ లు సుభాష్, ఇన్చార్జి ప్రసాద్,లక్ష్మణ్,వినోద్, డీవీ రమణ,పాపయ్య,కృష్ణయ్య, సతీష్ ,వెంకన్న,రాకేష్, నాగ ప్రవీణ్ మరియు సేఫ్టీ కమిటి సభ్యులు సిహెచ్. క్రాంతి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ వారికి శ్రీకాళహస్తిలో సేవా అవార్డు



ఏటూరునాగారం (గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: ములుగు జిల్లాకి చెందిన చేయూత ఫౌండేషన్ అధ్యక్షుడు ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తిలో అరుదైన గౌరవం దక్కింది. 4 తేదీన ఆదివారం నాడు శ్రీకాళహస్తికి చెందిన యువతరం సేవా సమితి వారి పదవ వార్షికోత్సవం సందర్భంగా రెండు తెలుగు రాష్ట్రల స్వచ్ఛంద సంస్థలను ఆహ్వానించి ఆత్మీయంగా సన్మానించారు. అందులో భాగంగా నిత్యం సేవా కార్యక్రమాలు చేస్తున్న చేయూత ఫౌండేషన్ ను ఎంపిక చేసిన యువతరం సంస్థ ప్రతినిధులు చిడెం సాయి ప్రకాష్ గారికి మెమోంటో అందించి, శాలువాలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ తెలంగాణ తెలుగు రాష్ట్రాల అన్ని స్వచ్ఛంద సంస్థలు పాల్గొనడం జరిగింది.



# పచ్చదనం, పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత




ఏటూరునాగారం(కోయగూడా ఎల్లాపూర్)(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: ఏటూరు నాగారం మండలం కోయగూడ గ్రామ పంచాయతీ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వచ్ఛ ధనం - పచ్చదనం కార్యక్రమం ని స్పెషల్ ఆఫీసర్ సాంబశివ రావు అధ్యక్షతన ర్యాలీ ప్రతి ఒక్కరు పరిశుభ్రతా పాటిస్తూ ఉండాలి. గ్రామాలలో పచ్చదనం ఏర్పాటు చేసుకోవాలని చెప్పడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో కార్యదర్శి, ఎంపీపీఎస్ ఉపాధ్యాయులు,ఏ ఎన్ ఎమ్ అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్స్, రేషన్ డీలర్స్,వి ఓ ఏ మరియు జిపి కారోబార్, సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు..

# మండలంలో విశృత పర్యటన చేసిన జిల్లా కలెక్టర్



టేకులపల్లి (గౌతమ్ న్యూస్): స్వచ్ఛతనం- పచ్చదనం హరితహారం కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ మరియు అదనపు కలెక్టర్ డి ఆర్. డి.ఏ అధికారి, టేకులపల్లి మండలం రాంపురం గ్రామం నందు రైతు తారావత్ హర్ష వేసిన మునగ తోటను సందర్శించినారు అనంతరం రైతుతో మాట్లాడి మునగ తోట వల్ల వచ్చే లాభాలను ప్రజలకు వివరించారు, అనంతరం సులానగర్ గ్రామం లో నర్సిరీ లో పెంచుతున్న మునగ మొక్కలను పరిశీలించినారు. ఈ కార్యక్రమంలో తహసిల్దారు , మండల పరిషత్ అభివృద్ధి అధికారి , మండల పంచాయతీ అధికారి , వ్యవసాయ అధికారి, ఇంజనీరింగ్ కన్సల్టెంట్, సాంకేతిక సహాయకులు, కేత్ర సహాయకులు పాల్గొన్నారు. ఏ పీ ఓ తదితర శాఖ అధికారులు పాల్గొన్నారు.

# స్వచ్ఛదనం - పచ్ఛదనం 22 వ వార్డులో



మెట్ పల్లి(గౌతమ్ న్యూస్): పట్టణంలోని 22 వ వార్డులో సోమవారం "స్వచ్ఛదనం పచ్ఛధనం" కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇట్టి కార్యక్రమంలో ప్రభుత్వ సిబ్బంది, ఉద్యోగులు భాగస్వామ్యం అవుతున్నారని, ప్రజలకు పరిసరాల పరిశుభ్రతపై ఎలాంటి ఇబ్బందులు ఉన్నా పురపాలక సంఘంలో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో 22వార్ట్ కౌన్సిలర్. జియా..కాంగ్రెస్ పార్టీ వార్డు ఇంచార్జి తాళ్లపల్లి శ్రీనివాస్, వార్డు ఆఫీసర్ సాబీరు, ఆర్ఫీ శోభ, మహిళ సంఘం సూపర్ వైజర్ లక్ష్మి, ఏయన్నం రజిత, ఆశ వర్కర్ లక్ష్మి మరియు నాయకులు జాజల రాజగోపాల్, , జాకీర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని జయప్రదం చేయండి



టేకులపల్లి (గౌతమ్ న్యూస్): టేకులపల్లి ఏఐటిఎఫ్ నాయకులు కల్తి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, ఈ దేశానికి స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాల అవుతున్న ఇంకా ఆదివాసులపై దాడులు, దోపిడీ జరుగుతూనే ఉన్నాయని, నూతన అటవీ సంరక్షణ నియమాల పేరుతో ఆదివాసీలను అడవులనుండి గెంటి వేయడం కోసం ప్రయత్నాలు చేస్తున్నా రని వాటిని కేంద్ర ప్రభుత్వం అమలు చేయడం ఆక్రమించుకోవడం అక్రమ కేసులు పెట్టడం ఆదివాసీలను వేధించడం నూతన ఆర్టీసీ సంరక్షణ నియమాలలో భాగమేనని . కేంద్ర ప్రభుత్వం వ్యతిరేక చర్య నిరసిస్తూ ఈ నెల 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవం సదస్సులను ఇల్లందు గంగారం బయ్యారంలో జరుగుతున్నాయని కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో దుర్గారావు, నాగయ్య, తాటి ముత్తయ్య, ఆలం శ్రీలక్ష్మి, వజ్జ సీతమ్మ, సమ్మక్క, సత్యావతి, లక్ష్మి, కోటమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## టేకులపల్లి మండలంలో పలు పంచాయతీలలో

# స్వచ్ఛధనం- పచ్చదనం ర్యాలీ




టేకులపల్లి (గౌతమ్ న్యూస్): ప్రభుత్వం ఇచ్చిన పిలుపులో భాగంగా స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమం గురించి ప్రజలకు అవగాహన కల్పించి,ప్రాధాన్యత ను చాటి చెప్పేందుకు సోమవారం టేకులపల్లి మండల కేంద్రం, సులానగర్,బొమ్మనపల్లి పలు గ్రామపంచాయతీలలో ర్యాలీ నిర్వహించడం జరిగింది.ప్రాథమిక పాఠశాల విద్యార్థులు ప్ల కార్డులు పట్టుకొని,ఈ ర్యాలీలో పాల్గొని తమ ప్రత్యేకత ను చాటుకున్నారు. అందరూ కలిసి శ్రమ దానం తో ప్రధాన రహదారి వెంట పిచ్చి మొక్కలను తొలగించారు. సులానగర్ మరియు బొమ్మన పల్లి పంచాయతీ కార్యాలయంలో గ్రామ సభ ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ ప్రత్యేక అధికారి వేమూరి రాజేష్, హైస్కూల్ హెచ్. ఎం. మంగీలాల్, ప్రైమరీ స్కూల్ హెచ్. ఎం. జ్యోతిరాణి, పంచాయతీ కార్యదర్శులు సిద్ధాంతి చిట్టి, ఎన్ పవిత్ర, సులానగర్ హెచ్ఎం గుర్రం దేవదాస్ టీచర్స్ వీరన్న, శంకర్, నరసింహారావు, సీత, మాలతి,పద్మ, నీరజ,గ్రామ పెద్దలు దోర్నాల మోహన్ రావు, ధర్మయ్య,వరప్రసాద్,అంగన్వాడీ టీచర్స్ విజయలక్ష్మి, విజయ, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది కమల, హారిక, సుజాత, ఈ జీ ఎస్ సిబ్బంది,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, గ్రామస్తులు, యువత ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




## ఎస్ ఐ ని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు




టేకులపల్లి (గౌతమ్ న్యూస్): టేకులపల్లి నూతన ఎస్ ఐ పి.సురేష్ ని మర్యాద పూర్వకంగా కలిసి సన్మానం చేసిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కోరం సురేందర్, బోడ మంగీలాల్ ,ఎక్స సర్పంచ్ లు, ఎంపీటీసీ లు ముఖ్య నాయకులు , రెడ్యానాయక్, శంకర్, భద్రు, గణేష్, అశోక్, సురేష్, రవి, సర్దార్, బన్సీలాల్, విజయ్, సంజయ్, రామ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో

## శిక్షణ పొందిన మహిళలకు ఈనెల 7న పరీక్షలు

### సింగరేణి జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు తెలిపారు.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం ఏరియా సింగరేణి సేవా సమితి ద్వారా వృత్తి శిక్షణ పొందిన మహిళలకు ఈ నెల 07వ తేదీన ఆర్.సి.ఓ.ఏ క్లబ్, రుద్రంపూర్ నందు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపిన సింగరేణి కొత్తగూడెం ఏరియా జిఎం ఎం షాలెం రాజు. 2023-24 సంవత్సరంలో సింగరేణి సేవాసమితి కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో ఫ్యాషన్ డిజైనింగ్, టైలరింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్క్ మొదలగు వృత్తి శిక్షణ కోర్సులను పూర్తి చేసిన మహిళలకు ఈ నెల 07వ తేదీ బుధవారం ఉదయం 09.30 గంటల నుండి 12 గంటలవరకు ఆర్.సి.ఓ.ఏ క్లబ్ రుద్రంపూర్ లో జరిగే పరీక్షలకు తప్పకుండా హాజరు కావాలని, ఈ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థులకు " ఖాదీ గ్రామోద్యోగ్ మహా విద్యాలయ- హైదరాబాద్" వారిచే సర్టిఫికెట్లు అందచేయబడునని జనరల్ మేనేజర్, కొత్తగూడెం ఏరియా ఎం. షాలేం రాజు తెలియ జేశారు.

## ఉద్యమకారులను తెలంగాణ సమరయోధులుగా గుర్తించాలి

### కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షను రేకెత్తించి 1969 ఉద్యమకారులను తెలంగాణ సమరయోధులుగా గుర్తించి వారిని అన్నివిధాలా ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 1969 తెలంగాణ ఉద్యమంలో ఆగస్టు 5న జరిగిన పోలీసుల కాల్పుల్లో మృతిచెందిన కె రాంచందర్, ఎండి దస్తగిరి సంతాప సభ సందర్భంగా సోమవారం బస్టాండు సెంటరులోని అమరవీరుల స్తూపం వద్ద నాటి ఉద్యమకారులతో కలిసి నివాళులర్పించారు. అనంతరం జరిగిన సంతాపసభలో కూనంనేని మాట్లాడుతూ వివక్షతకు గురవుతున్న తెలంగాణలో 1969లో జరిగిన ప్రత్యేక రాష్ట్ర ఉద్యమమే 2009లో తారాస్థాయిలో ప్రారంభమైన ఉద్యమానికి స్ఫూర్తి అని అన్నారు, నాడు ఉద్యమంలేకుంటే తెలంగాణ రాష్ట్రము ఏర్పడేదే కాదన్నారు. తెలంగాణ ఉద్యమానికి భీజం పోసిన నాటి ఉద్యమకారులని తెలంగాణ సమరయోధులుగా గుర్తించి పెన్షన్, గృహవసతి, రాయితీలు అందించి ఆదుకోవాలని కోరారు. ఉద్యమకారులు ఆశిర్వాదం, రామకృష్ణ మూర్తి, కొల్లేటి రాందాసు తదితరుల విగ్రహ ప్రతిష్టకు స్థలం కేటాయించేందుకు అధికారులకు సిఫారసు చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, గొల్లపల్లి దయానందరావు, మ్యాథ్యూస్, కందుకూరి మదనయ్య, కూచన కృష్ణారావు, తాండ్ర కృష్ణార్జునరావు, అబ్బు రాజయ్య, ఎండి గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీల కోసం

## జనతా గ్యారేజ్ ఆధ్వర్యంలో వాటర్ క్యాన్లు పంపిణీ చేసిన

### కాంగ్రెస్ పార్టీ నాయకులు జనతా గ్యారేజ్ అధ్యక్షుడు షేక్ అంజాద్



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో నందమూరి నగర్ కాలనీలో గల అంగన్వాడి కేంద్రంలో గర్భిణీ స్త్రీలు ఎటువంటి ఇబ్బందులు కలుగవద్దని, మహిళలు కూర్చోవడానికి, తాగునీటి అవసరాల కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు జనతా గ్యారేజ్ అధ్యక్షుడు షేక్ అంజద్ ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్ మరియకు, గర్భిణీ స్త్రీలకు కూర్చునుటకు చాపలు, వాటర్ క్యాన్ లు తన జనతా గ్యారేజ్ బృందం సభ్యులు షేక్ ముబిన్, ఎండీ.యాకుబ్ కలిపి పంపిణి చేశారు.

# గ్రామాల్లో స్వచ్ఛధనం- పచ్చదనం పెంపొందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి...






కురవి(గౌతమ్ న్యూస్): కురవి మండలం లోని లింగ్యాతండా (బి ) గ్రామాల్లో పచ్చదనం పరిశుభ్రత పెంపొందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని గ్రామ కార్యదర్శి సతీష్ కోరారు.రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛ ధనం, పచ్చదనం కార్యక్రమం లో భాగంగా, సోమవారం మహబూబాబాద్ జిల్లా కురవి మండల కోఆర్డినేటర్ రమేష్ నాయక్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ హరిలాల్ నాయక్ స్కూల్ ప్రిన్సిపాల్ పాల్గొని మొక్కలు నాటారు, ఈ సందర్భంగా గ్రామ అధ్యక్షులు హరిలాల్ నాయక్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 5 రోజుల స్వచ్ఛధనం -పచ్చధనం కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్నామని అన్నారు, : గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కార్యదర్శి కోరారు,గ్రామంలో పల్లె ప్రకృతి వనం, అవెన్యూ ప్లాంటేషన్, వైకుంఠదామం, సెగ్రిగేషన్ షెడ్డు, నర్సరీని.. మాజీ సర్పంచ్ రామ్ లాల్ మాట్లాడుతూ పల్లె ప్రకృతి వనాల్లో పిచ్చి మొక్కలు లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని, మొక్కలు లేని ప్రాంతాల్లో కొత్తగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలన్నారు. వైకుంఠదామాల్లో విద్యుత్, మరుగుదొడ్లు, నీటి సౌకర్యం కల్పించాలని, పూల మొక్కలు నాటి బయో ఫెన్సింగ్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. మురికి కాల్వలు, రోడ్లను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిసరాల్లో నీరు నిల్వకుండా చూడాలని, ఈగలు, దోమలు వ్యాప్తి చెందకుండా చర్యలు చేపట్టాలన్నారు. ఇంటింటి నుంచి తడి, పొడి చెత్త వేరు చేసి ట్రాక్టర్ ద్వారా సెగ్రిగేషన్ షెడ్డుకు తరలించి వర్మీ కంపోస్టు తయారు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బలపాల పి హెచ్ సి ఏఎన్ఎం వసంత గారు ఆశా కార్యకర్త కల్పన, రాం బాయ్, గ్రామ సిబ్బంది కిషన్ నాయక్ సురేందర్, మాలోతు మాంజ్యాజి నాయక్ పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దు

## ఎస్సై తాజుద్దీన్




ఏటూరు నాగారం (గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: ఏటూరు నాగారం మండల కేంద్రంలోని గిరిజన గురుకుల పాఠశాల ఆవరణలో సోమవారం ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్ డ్రగ్స్మహమ్మారిని నిర్మూలించడంలో విద్యార్థులు, యువత సైనికుల్లా



పని చేయాలనీ అన్నారు. డ్రగ్స్ నిర్మలన కరపత్రాలు విద్యార్థులతో కలిసి ఆవిష్కరించారు. ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ ఆదేశాల మేరకు.ఏటూరు నాగారం ఏఎస్పి శివమ్ ఉపాధ్యాయ, సిఐ అనుముల శ్రీనివాస్ సూచనల మేరకు మాదకద్రవ్యాలు. యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. డ్రగ్స్ మహమ్మారిని తరిమికొడదాం. యువతను కాపాడుకుందాం డ్రగ్స్ కరపత్రాలను పంపిణీ చేశారు.. ఎస్సై తాజుద్దీన్ మాట్లాడుతూ సమాజ హితం కోసం సామాజిక స్పృహతో డ్రగ్స్ సరఫరాను, వాడ కాన్ని అరికట్టాల్సిన అవసరం ఉందన్నారు. డ్రగ్స్ వాడకం వల్ల వ్యక్తుల జీవితాలే కాకుండా ఆయా కుటుంబాలు, దేశం, సమాజం ప్రమాదంలో పడుతుందన్నారు. డ్రగ్స్ అలవాటు, అడిక్షన్‌గా మారుతుందని డ్రగ్స్ వాడకుండా ఉండడమే కాకుండా డ్రగ్స్ ఎక్కడ కనిపించినా అరికట్టేందుకు విద్యార్థులు. యువత తమ వంతు పాత్రను పోషించాలని సూచించారు. మాదకద్రవ్యాలను తీసుకోవడం వల్ల కేంద్ర నాడి వ్యవస్థపై పనిచేసే శరీర అవయవాలతో పాటు మెదడుపై ప్రభావం చూపిస్తుంది అన్నారు . మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. మాదక ద్రవ్యాలు కలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకోవద్దు అన్నారు.కూడా మత్తును చిత్తు చేద్దాం. డ్రగ్స్ ను నిర్మూలించడంలో విద్యార్థులు సైనికుల పనిచేయాలన్నారు. డ్రగ్స్ మహమ్మారిని అరికట్టడంలో విద్యార్థులు యువత ముందు వరుసలో ఉండాలని, ప్రజలను, విద్యార్థులను చైతన్యం చేయాలినీ వివరించారు. డ్రగ్స్ వాడకాన్ని అరికట్టడంలో విద్యార్థులు సామాజిక బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. డ్రగ్స్ సరఫరాతో పాటువాడకంఅంతర్జాతీయంగా టెర్రరిజాన్ని తయారు చేస్తుందని తెలిపారు డ్రగ్స్ తీసుకున్న విక్రయించిన శిక్షలు తప్పవనిహెచ్చరించారు. ముందుగా డ్రగ్స్ నిర్మూలన లక్ష్యంగా ఏటూరు నాగారం ప్రధాన కూడలిలో పోస్టర్లు కరపత్రాలను అంటించారు. డ్రగ్స్ కరపత్రాలు పంపిణీ చేశారు.డ్రగ్స్ నియంత్రించడం కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని అన్నారు.

# ఏజెన్సీ ప్రాంతంలో సీజనల్ వ్యాధులు పై ప్రత్యేక దృష్టి. మంత్రి సీతక్క

## ఐదు గ్రామాలకు అందుబాటులో కంటైనర్ ఆసుపత్రి.



ఏటూరునాగారం(వెంకటాపురం)(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: జిల్లా లో రెండవ కంటైనర్ ఆసుపత్రి (ఎడ్జర్లపల్లి లో అదనపు ఆరోగ్య ఉపకేంద్రం) ను ప్రారంభించిన మంత్రి. ఏజెన్సీ ప్రాంతంలో సీజనల్ వ్యాధులు పై ప్రత్యేక దృష్టి తో ఐదు మారుమూల



గ్రామాల కోసం జిల్లా లో రెండవ కంటైనర్ ఆసుపత్రి ( అదనపు ఆరోగ్య ఉపకేంద్రం ) ను ఏర్పాటు చేసి ప్రజలకు వైద్యసేవలు అందిస్తున్నామని మంత్రి సీతక్క తెలిపారు. సోమవారం వాజేడు మండలం ఎడ్జర్లపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటైనర్ ఆసుపత్రి ( అదనపు ఆరోగ్య ఉపకేంద్రం ) ను రాష్ట్ర పంచాయతీ రాజ్ , గ్రామీణ అభివృద్ధి , గ్రామీణ నీటి సరఫర, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరిఅనసూయ సీతక్క,జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఏ ఎస్పి శివం ఉపాధ్యాయ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ ఏజన్సీ ప్రాంతంలో ఐదు గ్రామాల ప్రజలు నివాసిస్తున్నారని , ఆరోగ్య సమస్యలు వస్తె అనేక ఇబ్బందులు పడుతున్నారని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ ప్రత్యేక చొరవ తో జిల్లాలో రెండవ కంటైనర్ ఆసుపత్రిని ఏర్పాటు చేశామని తెలిపారు. మొదటి సారి పోచాపూర్ గ్రామం లో ఏర్పాటు చేశామని అదేవిధంగా ఎడ్జర్లపల్లిలో ఎర్పాటు చేశామని తెలిపారు. ఈ కంటైనర్ ఆసుపత్రిలో అత్యవసర చికిత్స నిమిత్తం నాలుగు బెడ్స్ , మందులు ఏర్పాటు చేశామని ప్రతి రోజు ఒక ఏఎన్ఎం ఒక ఆశా వర్కర్ విధులు నిర్వర్తిస్తారని, వారానికి రెండు రోజులు డాక్టర్ అందుబాటులో అందేవిధంగా చర్యలు తీసుకోవడం జరిగుతుందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పాయం రమణ, డి ఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, మండల ప్రత్యేక అధికారి డి సి ఓ సర్దార్ సింగ్, తహశీల్దారు, ఎంపి డి ఓ, ప్రాజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కేరళ వయినాడ్ వరద బాధితులకు సిపిఐ ఆధ్వర్యంలో విరాళాల సేకరణ

## వయినాడ్ వరద బాధితులను ఆదుకోండి

## సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారధి రెడ్డి




మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ప్రకృతి బీభత్సానికి కేరళలోని వయినాద్ ప్రాంతంలో మరణించిన నిరాశ్రయులైన వారికోసం సిపిఐ ఆధ్వర్యంలో నేడు విరాళాల సేకరణ కార్యక్రమం పట్టణ కేంద్రంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ కేరళ వయి నాడ్ బాధితులను ప్రజలందరూ ఆదుకోవాలని అన్నారు కొండ చర్యలు విరిగి వేలాదిమంది మరణించారని వందలాదిమంది నిరాశ్రయులు అయినారని వారి కోసం జిల్లా కేంద్ర ప్రజలందరూ




చేయూతనిచ్చి పెద్ద మనసుతో ఆదుకోవాలని, ఆపదలో ఆదుకున్న వారే నిజమైన హీరోలని, కేరళ రాష్ట్రాన్ని దేశ ప్రజలందరూ ఆదుకోవాలని, కేంద్ర ప్రభుత్వం వెంటనే కేరళకు తక్షణ సాయం 10 వేలకోట్ల సహాయం తక్షణమే అందించాలన్నారు. మానవతా దృక్పథంతో మానుకోట ప్రజలు ముందుకు వచ్చి కేరళలోని వయినాడ్ ప్రజలందరినీ ఆదుకోవాలని, జిల్లా వ్యాప్తంగా భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో కేరళ వరద బాధితుల కోసం విరాళాల సేకరణ చేస్తున్నట్టు ఈ మొత్తాన్ని సిపిఐ రాష్ట్ర సమితి నుండి కేరళ రాష్ట్ర ప్రభుత్వానికి పంపించనున్నట్టు బి.అజయ్ సారధి రెడ్డి తెలిపారు. ఈ విరాళాల సేకరణ కార్యక్రమంలో పెరుగు కుమార్, రేషపల్లి నవీన్, చింతకుంట్ల వెంకన్న, వెలుగు శ్రావణ్, మాలోతు రవీందర్, ఆబోతు అశోక్, వంకాయలపాటి చిరంజీవి, మంద శంకర్, తండా శ్రీనాథ్, గుంటొజు రమేష్ పాల్గొన్నారు.

# నేడు కొత్తగూడెం కు సిపిఐ జాతీయ నేత నారాయణ రాక

### చుంచుపల్లిలో పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించనున్న నేతలు.

### ప్రారంభోత్సవాన్ని పార్టీ శ్రేణులు కదలిరావాలి : ఎస్ కె సాబీర్ పాషా.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె నారాయణ మంగళవారం కొత్తగూడెంకు రానున్నాను. చుంచుపల్లి మండలంలోని బాబు క్యాంపు ఏరియాలో నూతనంగా నిర్మించిన పార్టీ కార్యాలయాన్ని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావుతో కలిసి ప్రారంభించనున్నారని ఆ పార్టీ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా తెలిపారు. నారాయణ, సాంబశివరావుతోపాటు సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు భాగం హేమంతరావు, ఖమ్మం జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాధం, దుర్గరాసి వెంకటేశ్వర్లు, చంద్రగిరి శ్రీనివాసరావు, సలిగంటి శ్రీనివాస్ పాల్గొంటారని తెలిపారు. కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ఉదయం చుంచుపల్లి మండల పార్టీ కార్యదర్శి వాసిరెడ్డి మురళి అదక్షతన బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో పార్టీ, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు, పార్టీ సానుభూతిపరులు అధికసంఖ్యలో హాజరుకావాలని సాబీర్ పాషా కోరారు.

# ప్రజలకు సేవలందించే అవకాశం అరుదైన గౌరవం

### కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : అధికారులకు, ప్రజా ప్రతినిధులకు ప్రజా సేవతోనే సరైన గుర్తింపు లభిస్తుందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. చుంచుపల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సోమవారం జరిగిన పాలకవర్గం ఎంపిటిసిల వీడ్కోలు సభకు అయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ప్రజా ప్రతినిధిగా ఐదేళ్లపాటు ప్రజా సేవచేసి అవకాశం లభించడం అరుదైన గౌరవమని, దాన్ని సమర్థవంతంగా నిర్వహించారని ఆశిస్తున్నట్లు తెలిపారు. మరోసారి అవకాశాం రావాలంటే ఉత్తమ సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా కూనంనేనిని అధికారులు, ప్రజా ప్రతినిధులు శాలువాలు, పూలమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జడ్పి చైర్మన్ కంచర్ల కంచర్ల చంద్రశేఖర్, చుంచుపల్లి తహసిల్దార్ పనెం కృష్ణ, ఎంపిడివో అశోక్ కుమార్, ఎంపివో గుంటి సత్యనారాయణ, ఎంపిపి బాదావత్ శాంతి, సిపిఐ జిల్లా నాయకులు వాసిరెడ్డి మురళి, పలువురు ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ డ్రైవింగ్, మైనర్ డ్రైవింగ్ పై నిఘా



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఆదేశాల మేరకు మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. అంతే కాకుండా మైనర్ డ్రైవింగ్, రాష్ డ్రైవింగ్ పై నిఘా పెట్టడం జరిగింది. ప్రజలకు డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల జరిగే నష్టాలు గురించి అవగాహన కలిపించాలి అన్ని అధికారులకు సూచించరు. తాగి వాహనం నడపడం వల్ల తమ ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలు కూడా ప్రమాదంలో పడివేసినవారు అవుతారని ఎస్పీ అన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదు అన్ని తల్లిదండ్రులు తమ పిల్లలపైన నిఘా ఉంచాలని అన్నారు. ప్రతి మోటార్ సైకిల్ వాహనదారుడు హెల్మెట్ ధరించాలని, రోడ్డు ప్రమాదాల్లో హెల్మెట్ ధరించకుండా చాలామంది మోటార్ సైకిల్ వాహనదారులు తరచుగా మరణించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరూ వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్స్ వెంబడి ఉంచుకోవాలని, త్రిబుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్ చేయవద్దని మహబూబాబాద్ జిల్లలో ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ సూచించారు.

# దళిత మహిళపై దాడి అమానుషం!!

### ఫ్రెండ్లీ పోలీస్ ఎక్కడ ఉంది !!

### ఎమ్మార్పీఎస్ నాయకుడు భానుచందర్ ఆరోపణ



నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): దొంగతనం చేసిందని అనుమానంతో దళిత మహిళల శతకబాదిన ఎస్సై పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ యువ నాయకులు మేడ్చల్ జిల్లా గుడ్ల పోచంపల్లి కుండ భానుచందర్ డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం రోజు రంగారెడ్డి జిల్లా. షాద్నగర్ మండల్ అంబేద్కర్ కాలనీకి చెందిన దళిత మహిళపై దొంగతనం నేపంతో వివస్త్రను చేసి కొట్టిన పోలీసులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మధ్యకాలంలో పోలీసులు రాక్షసులాగా ప్రవర్తిస్తున్నారని ఇటీవల కాలంలో నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో వనపర్తి జిల్లా పరిధిలోని పానగల్ మండలం ఎస్సై కళ్యాణ రావు విచక్షణ రహితంగా నడిరోడ్డుపై తమ వాహనానికి అడ్డు వచ్చిందని నెపంతో చితకబాది సస్పెండ్ అయిన విషయాన్ని



పోలీసులు ఇప్పటికి గుర్తు పెట్టుకోలేకపోతున్నారని కుండ బాంచందర్ ఆరోపించారు, గత ప్రభుత్వ హయంలో ఫ్రెండ్లీ పోలీస్ అనే సిద్ధాంతానికి కట్టుబడి పని చేసిన పోలీసులు ఈ మధ్యకాలంలో తెలంగాణ రాష్ట్రంలో విచ్చలవిడిగా వీరంగాలు చేస్తూ అరాచకాల సృష్టిస్తూ చట్టాన్ని చేతిలోకి తీసుకొని ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, పోలీసులు శాంతి భద్రతలను కాపాడాల్సిన పోలీసులే ప్రజలకు శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని దీనిపైన మానవ హక్కుల కమిషన్ ప్రభుత్వం తక్షణమే చర్య తీసుకొని సంబంధిత ఎస్సైని శాశ్వతంగా విధుల్లో నుంచి తొలగించాలని లేనిపక్షంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు,

## ఒకే రోజు ఒకే గ్రామంలో రెండు బోరు పాయింట్లు వేయించిన మహానేత

### ఇచ్చిన మాట నిలబెట్టుకున్న :-

### శివంపేట్ పి ఎస్ సి ఎస్ చైర్మన్ చింతల వెంకట్రాం రెడ్డి



నర్సాపూర్ (గౌతమ్ న్యూస్): శివంపేట్ మండలం పోతులబొగుడ గ్రామంలో గ్రామ ప్రజలు మాకు నీటి సమస్య ఉందని చెప్పడంతో ఇచ్చిన మాట ప్రకారం శివంపేట్ పి ఎస్ సి ఎస్ చైర్మన్ చింతల వెంకట్రాంరెడ్డి తన సొంత డబ్బులతో ఒకటి ముదిరాజ్ సంఘం పెద్దమ్మ గుడి వద్ద రెండ వది గ్రామంలో బోరు బండితో బోరు వేయించడం జరుగుతుంది ఈ కార్యక్రమంలో శివంపేట్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి మరియు శరభయ్య , కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ప్రవీణ్,నగేష్,దశరథ్, దుర్గయ్య, బిక్షపతి, అశోక్, బాలరాజ్,సంజీవ,నవీన్,మహేష్,వేణు,ముదిరాజ్‌సంఘం సభ్యులుమరియు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది

# నామలపాడు ఏకలవ్య గురుకుల సమస్యలను పరిష్కరించాలి

- నీళ్ల కోసం అవస్థలు పడుతున్న విద్యార్థులు.
- నాణ్యమైన భోజనం అందించడం లో విఫలం.
- సమస్యలు ఎక్కువ అవుతున్న పట్టించుకోని అధికారులు.
- జిల్లా హెడ్ కోటర్ కు 20 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఏకలవ్య గురుకుల ను సందర్శించని కలెక్టర్.
- నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తూన్న జిల్లా అధికారులు.
- నమలపాడు ఏకలవ్య గురుకులంపై సవితి తల్లి ప్రేమ చూపిస్తున్న అధికారులు.
- ఏకలవ్య గురుకులంలో కుకింగ్ స్లీపర్ స్టాప్ ను నిర్మించాలి.
- విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడొద్దు.
- పిడిఎస్యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్ డిమాండ్.





బయ్యారం (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం నామాలపాడు గ్రామంలో ఉన్న ఏకలవ్య గురుకులంలో సమస్యలు పరిష్కరించాలని పిడిఎస్యు ఆధ్వర్యంలో ఏకలవ్య గురుకులంను సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేసి విద్యార్థుల సమస్యలను తెలుసుకొని అనంతరం ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎస్యు రాష్ట్ర నాయకులు బానోత్ దేవేందర్ గణేష్ లు మాట్లాడుతూ... గత నెల రోజుల నుండి నీళ్ల లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని డిమాండ్ చేశారు. ఉడికి ఉడకనటువంటి భోజనం పెట్టి విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడోద్దని అన్నారు. సమస్యలు ఎక్కువ అవుతున్న కనీసం స్పందించని కలెక్టర్. అంతేకాకుండా విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని కోరారు. కలెక్టర్ తక్షణమే సమస్యలను పరిష్కారం చేయాలని కోరారు. తక్షణమే విద్యార్థుల సమస్యలు పరిష్కరించి విద్యార్థులకు న్యాయం చేయాలని లేనియెడల పిడిఎస్యు ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీసును ఎమ్మెల్యే ఇండ్లను ముట్టడిస్తామని హెచ్చరించారు. ధర్నా అనంతరం ఆర్డిఓ, ఆర్ సి ఓ లు తక్షణమే సమస్యలు పరిష్కరిస్తామని పై అధికారుల దృష్టికి



తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు సిద్దు, ప్రకాష్, రాఘవేంద్రరావు, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏ పదవులు లేకపోయినా పేద కుటుంబాలకు, అనాధలకు ఆపదలో ఉన్న అంటే ప్రత్యక్షం

### హమాలి వేల్పుల ఐలయ్య కుటుంబాన్ని, అశోక్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించిన చిలువేరు సమ్మయ్య గౌడ్

### పేదల కుటుంబాలకు పెద్దన్నగా చెలివేరు సమ్మనన్న

### బాధిత కుటుంబాలను పరామర్శించి, రెండు కుటుంబలకు చేరి 50 కేజీల బియ్యం, నెలకు సరిపడా నిత్యవసర వస్తువులు అందజేసిన సమ్మి గౌడ్ ఫౌండేషన్



మానుకోట జిల్లా/కేసముద్రం(గౌతమ్ న్యూస్): మానుకోట జిల్లా కేసముద్రం మండలం కేసముద్రం విలేజ్ లో సోమవారం హమాలీ వేల్పుల ఐలయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులు భార్య లక్ష్మి, కూతురు యమున లను పరామర్శించి ఐలయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాఢ సానుభూతిని తెలిపారు సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్. అదేవిధంగా కేసముద్రం గ్రామానికి చెందిన గంగాపురం అశోక్ గౌడ్ మాతృమూర్తి గంగాపురం సోమక్క ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి సోమక్క ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపిన సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్. అనంతరం సమ్మి గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక్కొక్క కుటుంబానికి 50o50 కేజీల బియ్యం, నెలకు సరిపడా నిత్యావసర వస్తువులను అందజేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన గ్రామ పెద్దలు మాట్లాడుతూ కేసముద్రం మండల కేంద్రంలోని ఏ కుటుంబాలైనా సరే ఆపదలో ఉన్నారని తెలియచేస్తే చాలు వెంటనే అక్కడికి చేరుకొని ఆ కుటుంబాలకు వారి సహాయ సహకారాలు అందజేయడం వారి గొప్ప మనసుకు నిదర్శనం అన్నారు. మహిళా సోదరీమణులు మాట్లాడుతూ ఇలా ఏ పదవులు లేకపోయినా పేద కుటుంబాలకు, అనాధలకు ఆపదలో ఉన్న వారికి వృద్ధులకు ఆపద ఉందని వారి ఇంటి గడప తొక్కితే చాలు వెనక ముందు



ఆలోచించకుండా సహాయం చేసే ఉన్నతమైన వ్యక్తి అని, మండల కేంద్రంలో ఆపదలో ఉన్న వ్యక్తులు స్వచ్ఛందంగా సమ్మి గౌడ్ ఫౌండేషన్ నుండి సహాయం అందుతుందనే భరోసాతో ధైర్యంగా ఉండే విధంగా భావన కల్పిస్తున్నారని, ఎన్నో విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నందుకు వారికి, వారి ఫౌండేషన్ కు అభినందనలు తెలియజేస్తున్నామని ఇలాంటి ఫౌండేషన్ చైర్మన్ సమ్మయ్య గౌడ్ కు మా అండదండలు ఎల్లవేళలా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సమ్మి ఫౌండేషన్ సభ్యులు ఎర్రం శెట్టి అశోక్, కొండేటి కళాధర్, పబ్బతి ప్రశాంత్ గౌడ్, సట్ల నర్సయ్య, సంకేపల్లి నారాయణరెడ్డి, పోలె పల్లి వెంకట్ రెడ్డి, కత్తెరసాల శ్రీను వాస్, చిట్ల సంపత్, మాసాడి శ్రీనివాస్, చిట్ల రవి, తుంపిల్ల వెంకన్న, కొమ్ము రాహుల్, గాజ గొని వీరన్న, ఎన్నమాల మహేందర్, రడం వెంకన్న, కొంతం కోటి, కొల్లూరు వెంకటయ్య, కదిర శీను, మడిపల్లి కృష్ణమూర్తి, కాటం రామ్ రెడ్డి, డొని కని రాజు,పెద్ద పోయిన ఎల్లయ్య, ఉప్పునూతల రమేష్, సుభాష్ రెడ్డి, బైరు వెంకన్న, కీర్తి రజిని, ఎన్ను ఎల్లయ్య, సుధగోని సతీష్, జావీదు,ఎస్కె అమీర్, ఎస్.కె జానీ, గుంశావళి, కుమారస్వామి, లక్ష్మణ్, గూబ వెంకన్న, సూరయ్య, ద్వాక్రా మహిళా సంఘం సిఏలు లక్ష్మీ, ఉమా, శ్రీలత నర్మదా, ద్వాక్రా సంఘం లీడర్లు శాలిమా, స్వాతి, సుల్తానా, ఆశా కార్యకర్తలు మల్లిక, మహేంద్ర గ్రూపు సభ్యురాల్లు తదితరులు పాల్గొన్నారు.

# మానుకోట మున్సిపాలిటీలో ఘనంగా తీజ్ పండుగ వేడుకలు

మానుకోట జిల్లా(గౌతమ్ న్యూస్): మానుకోట జిల్లా, మున్సిపాలిటీ 26వ వార్డు భగత్ సింగ్ నగర్ కాలనీ నందు భూక్యహరి నాయక్, విజయ వారి సమక్షంలో జరుగుతుంది. ప్రతిరోజు చుట్టూ పక్కలో ఉన్న కాలనీలు సిగ్నల్ కాలనీ, విక్రమ్ నగర్ కాలనీ, కాకతీయ



కాలనీ, బ్యాంక్ కాలనీ లో ఉన్న మన బంజారాలు వచ్చి మన పండుగని ఘనంగా నిర్వహించేందుకు అందరు కృషి చేయాలి. పండుగ టైం టేబుల్ ఉదయం 8 30 నిమిషాలకు తేజ్ కు నీళ్లు పోయడం జరుగుతుంది రాత్రి సేవాలాల్ మహారాజ్ కి మేరమ్మ





యాడికి బండారు ప్రతిరోజు రాత్రి చేయడం జరుగుతుంది. మన బంజారా కల్చర్ ను, మన తీజ్ పండుగని మన అందరం ప్రతిరోజు రాత్రి 7:30 గంటలకు వచ్చి మన కల్చర్ ని ప్రపంచానికి చాటి చెబుదాం. జై గోర్, జై సేవాలాల్, గోర్మాటి తండా నుంచి జిల్లా నుండి దేశ రాజధాని వరకు గోర్మాటి లు ఉంటున్నాము. కాని తీజ్ పండుగ అంటే మన పిల్లలకు తెలియదు శీతల పండుగ అంటే తెలవదు. కనీసం మన పండుగలు గోరుమాటి పండుగలు మన పిల్లలకు మన సంస్కృతి సాంప్రదాయాలు తెలియదు. అందుకని మన జాతి కోసం మన పిల్లల కోసం మన పిల్లల ఆరోగ్యం కోసం మన పండుగలు మనం చేసుకుందాం. సింధు నాగరికత, మౌనోజాదో నాగరికత నుండి హరప్పా నాగరికత వరకు తీజ్ పండుగలు చేసుకున్నారు అని చెప్పడానికి గర్వపడుతున్నాం. సేవాలాల్ మహారాజ్ చరిత్రని నలుమూలల తెలిసే విధంగా తీస్ పండగనే ఘనంగా నిర్వహించుకుందాం.

## అగర్తలకు చేరుకున్న షేక్ హసీనా.. నిర్ధారించిన త్రిపుర పోలీసులు



బంగ్లాదేశ్‌లో పరిస్థితి అదుపు తప్పింది. ఉద్యోగాల్లో రిజర్వేషన్ల విధానాన్ని వ్యతిరేకిస్తూ చెలరేగిన హింస తీవ్ర రూపం దాల్చడంతో.. వేలాది మంది నిరసనకారులు పెద్ద ఎత్తున నిరసనలకు దిగారు. తాజా పరిస్థితుల నేపథ్యంలో ప్రధాని పదవికి షేక్ హసీనా రిజైన్ చేశారు. అనంతరం ఆర్మీ హెలికాప్టర్‌లో బంగ్లాదేశ్ మీదుగా భారత్ చేరుకున్నట్లు సమాచారం. కాగా, తాజా సమాచారం ప్రకారం.. సోదరి షేక్ రెహానాతో కలిసి షేక్ హసీనా త్రిపుర రాష్ట్రంలోని అగర్తలలో ల్యాండ్ అయినట్లు తెలుస్తుంది. హసీనా రాకను త్రిపుర పోలీసులు నిర్ధారించినట్లుగా జాతీయ మీడియాలో వార్తలు ప్రసారం అవుతున్నాయి. బంగ్లాదేశ్ లో ఆందోళన నేపథ్యంలో దేశ రాజధాని ఢాకాలోని ప్యాలెస్ నుంచి ఆమె మధ్యాహ్నం 2: 30 గంటలకు ఆర్మీ ప్రత్యేక హెలికాప్టర్‌లో బయలుదేరి.. తాజాగా అగర్తలలో ల్యాండ్ అయినట్లు త్రిపుర పోలీసులు కన్ఫామ్ చేసినట్లు జాతీయ మీడియా వెల్లడించింది. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో బంగ్లాదేశ్‌లో లా అండ్ ఆర్డర్ మొత్తం సైన్యం చేతుల్లోకి వెళ్లిపోయింది. త్వరలో కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ఆర్మీ చీఫ్ వాకర్- ఉజ్- జమాన్ ప్రకటించారు. ప్రధాని షేక్ హసీనా రాజీనామా చేయడంతో.. దేశాన్ని తాత్కాలిక ప్రభుత్వం నడుపుతుంది అన్నారు. త్వరలోనే దేశంలో తిరిగి శాంతిని నెలకొల్పుతామన్నారు. దేశ పౌరులు సంయమనం పాటించాలి.. సంక్షోభానికి పరిష్కారం కనుగొంటాం.. విద్యార్థులు నిరసనలు ఆపేయాలని కోరుతున్నామని బంగ్లా ఆర్మీ చీఫ్ వాకర్-ఉజ్-జమాన్ వెల్లడించినట్లు రాయిటర్స్ పేర్కొనింది.

## 300 సినిమాల్లో కనిపించిన చెట్టు ఇక లేదు



ఎన్నో గోదావరి ప్రాంతం ఉన్న సినిమాలలో కనిపించిన ఒక 150 ఏళ్లు వయసున్న చెట్టు ఇప్పుడు నేలకొరిగింది. 1975లో రిలీజ్ అయిన పాడిపంటలు సినిమా నుంచి రంగస్థలం వరకు ఆ చెట్టు ఓ ఐకాన్ సింబల్ గా భావించేవారు దర్శకులు. మూగమనసులు, పద్మవ్యూహం, త్రిశూలం, సీతారామయ్యగారి మనవరాలు.. ఇలా అనేక సినిమాల్లో కనిపించింది ఆ చెట్టు. దర్శకులు వంశీ, కె.విశ్వనాథ్, జంధ్యాల, బాపు, రాఘవేంద్రరావుకు ఈ చెట్టు ఫేవరెట్ స్పాట్ అని కూడా చెబుతూ ఉంటారు. 150 సంవత్సరాల వయస్సున్న ఈ చెట్టు చుట్టూ దాదాపు 300 సినిమాల షూటింగ్‌లు జరగడం విశేషం అని అంటారు. దర్శకుడు వంశీ అయితే తన స్నేహితులతో కలిసి అక్కడే భోజనం చేసేవారని కూడా చెబుతారు. అంతటి పేరు, ఫేమస్ అయిన ఈ చెట్టు కూలిపోయింది. దీంతో స్థానికులు, ప్రకృతి ప్రేమికులు ఆవేదన చెందుతున్నారు. ఇంతకీ ఈ చెట్టు ఎక్కడుందని అంటే తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు మండలం కుమారదేవంలో ఉండేది ఈ చెట్టు. ఈ మధ్యకాలంలో వచ్చిన గోదావరి వరదలకు ఆ చెట్టు కుప్పకూలినట్లుగా తెలుస్తుందని అంటున్నారు. ఇంతకు మించిన సమాచారం అందుబాటులో లేదు. మొత్తం మీద 150 ఏళ్ల వయసున్న ఆ చెట్టు చుట్టూ అధికారికంగా 300 సినిమాలు చేశారు. అనధికారికంగా ఇంకా ఎన్ని చేసి ఉంటారు అనేదానికి లెక్క లేదని స్థానికులు చెబుతున్నారు.

## ఫుట్‌పాత్ ల ఆక్రమణలపై బల్దియా కొరడా



ఫుట్‌పాత్ ల ఆక్రమణలపై బల్దియా కొరడా ఝుళిపించింది. ఇష్టారాజ్యంగా ఆక్రమించుకున్న దుకాణాలను తొలగించారు. అబిడ్స్ నుంచి బషీర్ బాగ్ వరకు ఉన్న ఫుట్‌పాత్ పై ఉన్న బండ్లను దుకాణాలను కూల్చివేశారు. హైదరాబాద్? మహా నగరపాలక సంస్థ, ట్రాఫిక్ పోలీసులు సంయుక్తంగా ఈ ఆక్రమణల తొలగింపు కార్యక్రమం చేపట్టారు. ఫుట్ పాత్ లపై ఉన్న జ్యూస్ బండ్లు, చాయ్ బండ్లు మిర్చి , టిఫిన్ బండ్లను తొలగించారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ అధికారులతో చిరు వ్యాపారులు వాగ్వివాదానికి దిగారు. పొట్టకూటి కోసం చిరు వ్యాపారాలు చేస్తున్న తమపై అధికారులు ప్రతాపం చూపిస్తున్నారని ఆరోపించారు. అక్రమ కూల్చివేతలను నిరసిస్తూ అబిడ్స్ జీహెచ్ఎంసీ కార్యాలయం ముందు బీజేపీ ఆధ్వర్యంలో చిరు వ్యాపారులు ఆందోళన చేపట్టారు. ముందస్తుగా ఎలాంటి సమాచారం ఇవ్వకుండా డబ్బులను ధ్వంసం చేయడంపై బీజేపీ స్థానిక కార్పొరేటర్ సురేఖ ఓం ప్రకాష్ మండిపడ్డారు. చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవితాలు గడుపుతున్నా అన్యాయంగా వీరి పొట్ట మీద కొట్టడం సరికాదన్నారు. తక్షణమే వీరికి నష్టపరిహారం చెల్లించి న్యాయం చేయాలని కోరారు. జీహెచ్ఎంసీ సిబ్బందికి, బీజేపీ నాయకులకు తీవ్ర వాగ్వివాదం జరగడంతో కొద్దిసేపు స్వల్ప ఉద్రిక్తత చోటుచేసుకుంది.

## ఏపీ యువతకు ఉద్యోగాలు లభించేలా నైపుణ్యాభివృద్ధి పెంచాలి..





ఏపీ యువతకు గ్లోబల్ స్థాయి ఉద్యోగాలు లభించేలా నైపుణ్యాభివృద్ధి పెంచాలని సీఎం చంద్రబాబు సూచించారు. పాఠశాల, ఉన్నత విద్య, నైపుణ్యాభివృద్ధిపై కలెక్టర్ల సదస్సులో చర్చించారు. ఆ శాఖ కార్యదర్శులు కోన శశిధర్, సౌరభ్ గౌర్ ఈ సదస్సులో వివరించారు. విద్యాశాఖపై ఆ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కోన శశిధర్ ప్రెజెంటేషన్ ఇచ్చారు. బడిబాట కార్యక్రమాన్ని కోన శశిధర్ వివరించారు. ఏ స్కూల్ అయినా సరే.. పిల్లలు స్కూళ్లకు వచ్చేలా చూడాలని చంద్రబాబు పేర్కొన్నారు. పిల్లలు ఎవ్వరూ డ్రాపవుట్ కావడానికి వీలులేదని ఆయన అధికారులను ఆదేశించారు. డ్రాపవుట్లు ఉండకుండా కసరత్తు చేస్తామని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సదస్సులో వెల్లడించారు. అన్ని రకాల పాఠశాలలు సీబీఎస్సీ పరీక్షలకు తరహా స్థాయిలో సన్నద్ధమయ్యేలా కృషి చేస్తున్నామని మంత్రి నారా లోకేష్ తెలిపారు. ఉన్నత విద్య, నైపుణాభివృద్ధిపై సీఎం చంద్రబాబు కలెక్టర్ల సదస్సులో ప్రస్తావించారు. గతంలో నాక్ అక్రిడేషన్‌లో ఏపీ యూనివర్సిటీలు టాప్ 10లో ఉండేవని.. ఇప్పుడు నాక్ అక్రిడేషన్‌లో ఒక్కటి కూడా లేకపోవటం శోచనీయమన్నారు. పాఠ్యాంశాలు కూడా ఎప్పటికప్పుడు మారుతూ ఉండాలి.. దానిపై కూడా ఎవరికీ ఫోకస్ లేకుండా పోయిందన్నారు. మన విద్యార్థులు గ్లోబల్ స్థాయిలో నైపుణ్యాల్ని సంపాదించుకునేలా శిక్షణ ఇవ్వాలన్నారు. అందుకు అనుగుణంగా ఉండే కార్యాచరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వర్చువల్ వర్కింగ్ కోసం ఓ విధానాన్ని రూపొందించాలని.. దీనిపై ఓ వర్క్ షాప్ చేయాలని సూచించారు. ఏపీ వర్చువల్ వర్కింగ్ హబ్‌గా మారాలన్నదే లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

# మూడో ప్రపంచ యుద్ధం.. ముప్పు అంచున

### ఇజ్రాయెల్‌పై కయ్యానికి కాలుదువ్వుతున్న ఇరాన్
### ఇరాన్‌కు రష్యా.. ఇజ్రాయెల్‌కు అమెరికా, యూకే అండ
### 'అబ్రహాం కూటమి' ఏర్పాటుకు నెతన్యాహు ప్రతిపాదన
### హెజ్బొల్లా, హౌతీ, హమాస్‌తో ఇరాన్ ఏర్పాటు చేసిన ప్రాక్సీ నెట్‌వర్క్‌ను కూటమిగా ఏర్పడి దెబ్బతీసే యోచన





టెహ్రాన్, టెల్ అవీవ్,: చినికి చినికి గాలివానగా మారిందన్న సామెత చందంగా.. ఇజ్రాయెల్-హమాస్ ఘర్షణ ఇరాన్ ప్రవేశంతో మూడో ప్రపంచ యుద్ధానికి దారితీసే పరిస్థితి కనిపిస్తోంది! ఇజ్రాయెల్‌కు అండగా రంగంలోకి దిగేందుకు అమెరికా ఇప్పటికే సిద్ధం కాగా.. ఇరాన్‌కు సైనిక సాయం అందించేందుకు రష్యా సిద్ధమైనట్టు సమాచారం. తమ దేశంలో అతిథిగా ఉన్న హమాస్ చీఫ్ ఇస్మాయిల్ హనియా హత్యతో రగిలిపోతున్న ఇరాన్.. సోమవారం తమపై యుద్ధానికి దిగే ప్రమాదం ఉందని ఇజ్రాయెల్ అంచనా వేస్తోంది. దీంతో.. ఈ ఏడాది ఏప్రిల్‌లో ఇరాన్ తమ దేశంపై చేసిన దాడిని అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, జోర్డాన్ దేశాల సాయంతో ఎదుర్కొన్నట్టే ఇప్పుడు కూడా అమెరికా, యూకేతో నాటో తరహాలో ఒక కూటమిగా ఏర్పడి ఎదుర్కోవాలని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు అభిప్రాయపడుతున్నారు. ఆయన దీన్ని 'అబ్రహామ్ కూటమి'గా వ్యవహరిస్తున్నారు! 1979లో వచ్చిన ఇస్లామిక్ విప్లవం అనంతరం ఇరాన్ తన ప్రాబల్యాన్ని పెంచుకోవడానికి.. లెబనాన్‌లో హెజ్బొల్లా, యెమెన్‌లో హౌతీలు, గాజాలో హమాస్, పాలస్తీనియన్ ఇస్లామిక్ జిహాద్ గ్రూపు, ఇరాక్‌లో షియా మిలీషియా గ్రూపులతో ఒక ప్రాక్సీ నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేసుకుంది. దాన్ని 'ద యాక్సిస్ ఆఫ్ రెసిస్టెన్స్' అని పిలుస్తారు. ఈ కూటమిని ఎదుర్కోవాలంటే.. అమెరికా, యూకే వంటి దేశాలతో 'అబ్రహాం కూటమి'ని ఏర్పాటు చేసి కలిసికట్టుగా పోరాడాలన్నది నెతన్యాహు ఆలోచన. ఈ వ్యూహంలో భాగంగానే ఇజ్రాయెల్ రక్షణ మంత్రి యోవ్ గాలంట్.. అమెరికా, బ్రిటన్ రక్షణ మంత్రులు లాయడ్ ఆస్టిన్, జాన్ హీలేతో ఇప్పటికే మాట్లాడారు.




మరోవైపు.. అమెరికా సెంట్రల్ కమాండ్ జనరల్ మైకేల్ కురిల్లా గల్ఫ్ దేశాల నేతలతో చర్చలు జరిపేందుకు అక్కడికి చేరుకున్నారు. గల్ఫ్ దేశాల్లో ఉన్న తన సేనల సంఖ్యను అమెరికా పెంచుతోంది. మరిన్ని విమానవాహక యుద్ధనౌకలను, యుద్ధవిమానాలను ఆ ప్రాంతానికి పంపుతున్నట్టు పెంటగాన్ మూడురోజుల క్రితమే ఒక ప్రకటనలో తెలిపింది.

### నాలుగు నెలల క్రితం..

సిరియా రాజధాని డమాస్కస్‌లో ఇరాన్ రాయబార కార్యాలయంపై ఈ ఏడాది ఏప్రిల్ 1న ఇజ్రాయెల్ చేసిన బాంబుదాడిలో ఇద్దరు ఇరానియన్ జనరల్స్ సహా 16 మంది మరణించారు. దీంతో ఇరాన్ ఏప్రిల్ 13న ఇజ్రాయెల్‌పై 300కు పైగా డ్రోన్లు, క్రూయిజ్, బాలిస్టిక్ క్షిపణులను ప్రయోగించిన సంగతి తెలిసిందే. అప్పట్లో ఇజ్రాయెల్ ఆ దాడిని అమెరికా, యూకే, జోర్డాన్, ఫ్రాన్స్ అండతోనూ, తన యారో-3, డేవిడ్స్ స్లింగ్ రక్షణ వ్యవస్థలతో సమర్థంగా తిప్పికొట్టింది. అయితే, ఈసారి ఇరాన్‌కు అండగా ఇప్పటికే రష్యా సైనిక విమానాలు ఇరాన్‌లో ల్యాండ్ అవుతున్నాయని.. రష్యాకు చెందిన అత్యంత అధునాతనమైన కమ్యూనికేషన్ జామింగ్ వ్యవస్థను వ్యూహాత్మకంగా కీలకమైన ప్రాంతాల్లో ఇరాన్ ఏర్పాటు చేసిందని విశ్వసనీయ వర్గాల ద్వారా తెలుస్తోంది. ఇలా ఇరువైపులా అగ్రరాజ్యాలు రంగంలోకి దిగితే అది మూడో ప్రపంచయుద్ధానికి దారితీయొచ్చనే ఆందోళన వ్యక్తమవుతోంది. ఇదిలా ఉండగా, గాజాలో రెండు పాఠశాలలే లక్ష్యంగా ఇజ్రాయెల్ సేనలు శనివారం చేసిన దాడిలో 25 మంది పాలస్తీనియన్లు చనిపోయారు.

### హూతీల దాడులు మళ్లీ ప్రారంభం

యెమెన్ కేంద్రంగా పనిచేస్తున్న హూతీ తిరుగుబాటుదారులు ఎర్ర సముద్రంలోని నౌకలపై మళ్లీ దాడులు ప్రారంభించారు. గల్ఫ్ ఆఫ్ ఏడెన్‌లో శనివారం ఓ వాణిజ్య నౌకపై క్షిపణితో దాడికి పాల్పడ్డారు. క్షిపణి దాడి జరిగినట్లు నౌకా భద్రతాధికారి ధ్రువీకరించారని యూకే మేరీటైమ్ ట్రేడ్ ఆపరేషన్స్ సెంటర్ వెల్లడించింది. అయితే ఈ దాడి వల్ల నౌకకు ఎలాంటి ప్రమాదం వాటిల్లలేదని తెలిపింది. లైబేరియన్ జెండాతో యూఏఈ నుంచి సౌదీ అరేబియా వెళ్తున్న గ్రోటన్ నౌకపై ఈ దాడి జరిగినట్లు చెప్పింది.

### ప్రపంచ యుద్ధం.. నేడే మొదలు?
### భారత నోస్ట్రడామ్‌సగా పేరొందిన కుశాల్‌కుమార్ తాజా అంచనా

భారత నోస్ట్రడామ్‌సగా పేరొందిన కుశాల్‌కుమార్ అనే జ్యోతిష్కుడు.. సోమవారం లేదా మంగళవారం నుంచి మూడో ప్రపంచ యుద్ధం మొదలవుతుందని ప్రకటించారు. నిజానికి ఈయన మూడో ప్రపంచ యుద్ధం మొదలయ్యే తేదీలను ప్రకటించడం ఇదే మొదటిసారి కాదు. 2024 జూన్ 18న మొదలవుతుందని ఒకసారి.. జూలై 26 లేదా 28 తేదీల్లో యుద్ధభేరి మోగుతుందని మరోసారి.. చెప్పారు. కానీ, రెండుసార్లూ ఆయన జోస్యం ఫలించలేదు. హరియాణాకు చెందిన కుశాల్‌కుమార్ జ్యోతిష ప్రతిభ ఎంత గొప్పదో తెలియదుగానీ ఆయన చాలా పాపులర్. ఆయన వ్యాసాలు అంతర్జాతీయ జ్యోతిష మ్యాగజైన్లలో ప్రచురితమయ్యాయి.

# కన్వర్‌యాత్ర.. 'సుప్రీం' జోక్యం సమ్మతం కాదు





ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో 250 కిలోమీటర్ల మేర సాగే కన్వర్ యాత్రలో కోట్లాది భక్తులు పాల్గొంటారు. గత ఏడాది మాంసాహారం విక్రయించే కొందరు వ్యాపారులు కావడి యాత్ర నిర్వహించే మార్గాల్లో గందరగోళం సృష్టించారు. అందుకే ముందు జాగ్రత్తగా ప్రభుత్వం వ్యాపారుల నేమ్ బోర్డు తప్పనిసరి చేసింది. భక్తులకు స్వచ్ఛమైన శాకాహారం ఎక్కడ లభిస్తుందో సూచించేలా ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్ ప్రభుత్వాలు ఉత్తర్వులు తీసుకురావడం ప్రతి హిందువు స్వాగతిస్తున్నాడు. కన్వర్ యాత్ర దారిలో నేమ్ బోర్డు తగిలించాలన్న ఉత్తర్వులు మతపరమైనవి కావు, ఈ విషయంలో ఎవరూ భుజాలు తడుముకోవాల్సిన పనిలేదు. హిందువులు అత్యంత పవిత్రంగా నిర్వహించే కావడి (కన్వర్) యాత్రపై జరుగుతున్న వివాదం రాజకీయ దుమారాన్ని దాటి సుప్రీంకోర్టు తలుపు తట్టింది. భక్తుల విశ్వాసాలు, సంప్రదాయాలతో పనిలేదన్నట్లు, కేవలం రాజకీయాలను దృష్టిలో ఉంచుకొని తీర్పు చెబితే చాలు అనే ధోరణిలో సుప్రీం కోర్టు కూడా వ్యవహరించడం సమ్మతం కాదు. ఓ న్యాయమూర్తి మాట్లాడుతూ 'నేను కేరళలో ఓ ముస్లిం నిర్వహించే రెస్టారెంట్‌కు వెళ్లాను. అక్కడి భోజనం నాకు నచ్చింది' అని తీర్పు చెప్పారు. అయితే, ఇక్కడ ముస్లిం రెస్టారెంట్‌లో సాధారణ ప్రజలు భోజనాలు చేయడం వేరు, పరమ పవిత్రంగా దీక్షలో ఉంటూ, పూజలు చేస్తూ, ప్రసాదాలు స్వీకరించడం వేరు అనే విషయం సుప్రీంకోర్టు గ్రహించకపోవడం గమనార్హం. నియమనిష్ఠలతో ఉంటూ, పద్ధతుల ఆధారంగా భోజనాలు చేయడం, ప్రసాదం స్వీకరించడం కావడి భక్తుల ఆచారం. రుచికరమైన భోజనాలు చేయాలి, కడుపు నిండా తిని బ్రేవ్ అని, బయటకు రావడం కాదు. కాబట్టి, అసలు విషయం వదిలి ఏవేవో మాట్లాడటం సమంజసం కాదు. నీ పేరు చెప్పేందుకు నీకున్న అభ్యంతరం ఏంటని ప్రశ్నిస్తే, మైనార్టీలపై దాడులకు దిగుతున్నారన్న అసంబద్ధ వాదనతో ఎదురుదాడి చేయడం దుర్మార్గం. హిందువులకు శ్రావణమాసం పరమ పవిత్రమైనది. నీసు (మాంసాహారం) ముట్టుకోకుండా నిష్ఠతో పూజలు చేయడం, ఉపవాస దీక్షతో భగవంతుడిని కొలవడం అనాదిగా వస్తున్న ఆచారం. ప్రపంచంలోని హిందువులందరూ ఒక్కో తీరుగా భగవంతుడిని కొలుస్తారు. అయితే నేడు ఆ ఆచార వ్యవహారాలపైనే దాడులు చేసేందుకు రాజకీయ నాయకులు, మానవ హక్కుల రూపంలో ఉన్న హిందూ వ్యతిరేకులు కట్టకట్టుకుని హిందూ ధర్మంపై దౌర్జన్యం చేస్తున్నారు. ఏడాదికోసారి ప్రతి శ్రావణ మాసంలో భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించి, నిష్ఠతో శివుడిని కొలిచేందుకు కావడి యాత్ర తీస్తుంటే, వారి దీక్షకు భంగం కలిగేలా వ్యవహరిస్తున్నారు. పవిత్రమైన భోజనం, పరిశుద్ధ ఆహారం పూజలో భాగమని.. మాంసాహార ప్రియులు వండే ఆహారంతో పూజ ఫలం చెడుతుందని భక్తులు మొత్తుకుంటుంటే ఏమాత్రం పట్టించుకోకపోవడం హిందువుల మనోభావాలకు గొడ్డలిపెట్టు. హొటల్ పేరు ఏదైనా, వంట చేసేవాడు, వడ్డించేవాడు ఎవరైనా సరే వారు పెట్టింది తినాలి అంటూ ఓ వైపు కోర్టులు గద్దిస్తుంటే, మరోవైపు రాజకీయ నాయకులు కావడి యాత్ర భక్తులపై గాంఢ్రింపులకు దిగుతున్నారు. ఇది చాలదు అన్నట్లు.. సోనుసూద్ అనే నటుడి మాటలు మరీ వెటకారంగా ఉన్నాయి. 'శబరి ఎంగిలి రాముడు తినలేదా..? ముస్లింల ఎంగిలి మీరు తింటే తప్పేంటీ..?' అని పుండుపై కారం చల్లుతున్నాడు. పరోక్షంగా ముస్లింల ఎంగిలి తినాలి అని హెచ్చరిస్తున్నాడు. హిందువులు ఏం తినాలి, ఎలా పూజించాలి, ఎవరి వద్ద వస్తువులు కొనాలి వంటివి కూడా రాజకీయ నాయకులు, కోర్టులు నిర్ణయించడం అసంబద్ధం. హిందువుల హక్కులు, స్వేచ్ఛను హరించే ఈ తీర్పు ఏమాత్రం సమ్మతం కాదు. "అసలు విషయం ఇక్కడ హిందూ ముస్లిం కాదు, మా పవిత్రత. శుభ్రమైన శాకాహార భోజనం కావాలి. భోజనం అనే కన్నా ప్రసాదం అంటే ఇంకా బాగుంటుంది. దీక్షలో ఉన్నప్పుడు నిష్ఠతో తయారుచేసిన ఆహారాన్ని ప్రసాదంగా భుజించడం హిందువుల సంప్రదాయం" అని కావడి యాత్రికుల వాదన. కానీ అవన్నీ ఏమీ లేవు, మీరు ఇక్కడే భోజనం చేయండి.. అదంతా బాగుంది అంటూ హిందువులను భయభ్రాంతులకు గురి చేయడం ఆశ్చర్యకరం. ఏడాదిక్రితం ఉగాది సమయంలో శ్రీశైలం పుణ్యక్షేత్రంలో ఘర్షణ చోటుచేసుకున్న విషయం తెలిసిందే. అసలు ఘర్షణ ఎందుకంటే, హిందువులు కానివారు శ్రీశైలంలో వ్యాపారం చేస్తున్నారు. రూ.20 వాటర్ బాటిల్‌ను రూ.25కు అమ్ముతున్నారు. అదేంటీ..? 20 రూపాయలే కదా..అని భక్తులు అడిగితే.. ఇది ఇంతే, అంటూ గద్దించారు. విసుగు చెందిన భక్తులు వేరే దుకాణానికి వెళ్ళారు. దీంతో వ్యాపారులు గొడవకు దిగారు. "కొంటె మా దగ్గరే కొనాలి. చెప్పినంత చెల్లించాలి" అంటూ హుకుం జారీ చేశారు. భక్తులు వినలేదు. ఈ కారణంగా హైందవేతర వ్యాపారులంతా కలిసి భక్తులపై దాడి చేశారు, భయాందోళనలు సృష్టించి భక్తుల వాహనాలను ధ్వంసం చేశారు. ఈ విషయం తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర ప్రజలు ఇంకా మరువనే లేదు. పైగా దాడి ఘటన సమర్థించుకుంటూ, దాడికి గురైనవారు కర్ణాటక భక్తులు అంటూ ప్రాంతాల వారీగా విభజన తీసుకువచ్చారు. కర్ణాటక అయినా, ఆంధ్ర అయినా, తెలంగాణ అయినా, ఉత్తరప్రదేశ్ అయినా భక్తులు భక్తులే. ఈరోజు సుప్రీంకోర్టును ఆశ్రయించిన తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ మహువా, విద్యావేత్త అపూర్వానంద్, కాలమిస్ట్ ఆకార్ పటేల్, పౌరహక్కుల రక్షణ సంఘాలు, సంస్థలు ఆ రోజు ఎందుకు స్పందించలేదో తెలియజేయాలని హిందూ సమాజం డిమాండ్ చేస్తోంది. హిందువులు కలియుగ దైవంగా భావించి ఆరాధించే తిరుమల తిరుపతి పుణ్యక్షేత్రంలో అన్యమతస్తుల ప్రచారం, ఆలయ పవిత్రతను దెబ్బతీసే కుట్రలపై స్పందించేందుకు పెద్దలకు సమయం ఉండదు. ఏడుకొండలను మూడు కొండలుగా విభజన చేస్తాననే ప్రకటనపై నోరు మెదపరు. అసలు శ్రీశైలంతో పాటు అనేక హిందూ పుణ్యక్షేత్రాలలో ఇతరుల దుకాణాలకు అనుమతులు ఎవరు ఇచ్చారో జవాబు దొరకదు. కన్వర్ యాత్రలో భాగంగా శివనామ స్మరణ చేస్తూ, సాత్విక ఆహారం భుజించి యాత్రలో పాల్గొనడం ఆనవాయితీ. ఏడాదంతా తమ కుటుంబానికి శుభాలు కలగాలని నిష్ఠతో కావడి మోస్తూ.. గంగాజలాన్ని తీసుకువచ్చి శివలింగాలకు అభిషేకం చేయడం సంప్రదాయం. శ్రీరాముడు, రావణాసురుడు, పరశురాముడు కూడా కావడి యాత్ర నిర్వహించారు. ఈ పవిత్రమైన మాసంలో గంగాజలంతో అభిషేకం చేస్తే శివుడు ప్రసన్నమై, కోరికలు ఫలించి, శుభాలు కలుగుతాయనేది భక్తుల విశ్వాసం. కానీ వారి విశ్వాసాలకు భంగం కలిగించేలా కోర్టులు, రాజకీయనేతలు తలో రీతిలో హిందూ విశ్వాసులపై దాడికి దిగడం క్షమార్హం కాదు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో 250 కిలోమీటర్ల మేర సాగే యాత్రలో దాదాపు 5 కోట్ల మంది భక్తులు పాల్గొంటారు. గతేడాది మాంసాహారం విక్రయించే కొందరు వ్యాపారులు కావడి యాత్ర నిర్వహించే మార్గాల్లో కావాలని గందరగోళం సృష్టించారు. భక్తుల విశ్వాసాలకు విఘాతం కలిగించి యాత్రను అపవిత్రం చేసే విధంగా వ్యవహరించారు. పూజను, యాత్ర పవిత్రతను దెబ్బతీసే కుట్రలు చేశారు. అందుకే ముందు జాగ్రత్తగా ప్రభుత్వం వ్యాపారుల నేమ్ బోర్డు తప్పనిసరి చేసింది. భక్తులకు స్వచ్ఛమైన శాకాహారం ఎక్కడ లభిస్తుందో సూచించేలా ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, మధ్యప్రదేశ్ ప్రభుత్వాలు ఉత్తర్వులు తీసుకురావడం ప్రతి హిందువు స్వాగతిస్తున్నాడు. కన్వర్ యాత్ర దారిలో నేమ్ బోర్డు తగిలించాలన్న ఉత్తర్వులు మతపరమైనవి కావు, ఈ విషయంలో ఎవరు భుజాలు తడుముకోవాల్సిన పనిలేదు. తన పేరు తాను చెప్పుకోవడానికి గర్వపడాలి కాని, దాచి దాచిపెట్టాల్సిన అవసరం లేదు.

# తెలంగాణాలో త్వరలో ఉప ఎన్నికలు.. కేటీఆర్ మాటల వెనుక పరమార్థం ఏంటో..




తెలంగాణాలో ఇటీవలే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది.. బీఆర్ ఎస్ ప్రతిపక్షానికి పరిమితమైంది.. ఈ క్రమంలో అక్కడ ఉప ఎన్నికలు రాబోతున్నాయంటూ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు.. దీనిపై ప్రస్తుతం అన్ని రాజకీయ పార్టీల్లో చర్చ నడుస్తోంది.. అసలు ఉప ఎన్నికలు తెలంగాణాలో ఇప్పుడు సాధ్యమా..? కేటీఆర్ మాటల వెనుక ఉన్న ఆంతర్యమేంటో చూద్దాం.. తెలంగాణాలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే.. కారు పార్టీ ఎమ్మెల్యేలు సుమారు 10 మంది హస్తం గూటికి చేరారు.. దీంతో అసెంబ్లీలో బీఆర్ఎస్ బలం తగ్గిపోయింది.. ఈ క్రమంలో వారిమీద అనర్హత వేటు వేయించేందుకు ఆ పార్టీ నాయకత్వం సిద్ధమైంది.. ఈ విషయంపై రాజ్యాంగ నిపుణులతో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ ప్రతినిధుల బృందం సమావేశం అయిందట. మరో నెల రోజుల్లో దీనిపై స్పష్టత వచ్చే అవకాశముందని బీఆర్ఎస్ నేతలు చెబుతున్నారు.. ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వెయ్యాలంటూ పార్టీ తరపున కోర్టుకు వెళ్తున్నట్లు కేటీఆర్ ప్రకటించారు.. ఈ ప్రకటన ప్రస్తుతం తెలంగాణా రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది.. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హత విషయంలో న్యాయపరమైన చర్యలు తీసుకునేందుకు బీఆర్ఎస్ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. పార్టీకి ద్రోహం చేసిన వారిని ప్రజాక్షేత్రంలోనే ఎదుర్కొంటామని ఆ పార్టీ నేతలు అంటున్నారు.. సుప్రీం కోర్టు నుంచి తీర్పు వస్తే నెలరోజుల్లోనే ఉప ఎన్నికలు వచ్చే అవకాశాలున్నాయని ప్రగతి భవన్ వర్గాలు చెబుతున్నాయి.. ఒకవేళ ఉప ఎన్నికలు వస్తే కాంగ్రెస్ పార్టీ దూకుడుకు బీఆర్ ఎస్ తట్టుకోగలదా అన్న సందేహాన్ని రాజకీయ విశ్లేషకులు వ్యక్తపరుస్తున్నారు. అధికారంలో ఉండటం.. దానికి తోడు ప్రభుత్వం ఏర్పడి కూడా తక్కువ సమయమే కావడంతో.. ప్రజల్లో వ్యతిరేక ఉండే అవకాశం లేదని.. ఈ సమయంలో ఉప ఎన్నికలు అంటే బీఆర్ ఎస్ కూ జీవన్మరణ సమస్యగా ఉంటుందని స్వంత పార్టీ నేతలు చర్చించుకుంటున్నారు.. పార్టీ మారిన ఎమ్మెల్యేలను ఇరుకున పెట్టేందుకే కేటీఆర్ ఈ కామెంట్ చేసి ఉంటారన్న ప్రచారం కూడా నడుస్తోంది.. ఇంతకీ తెలంగాణలో ఉప ఎన్నికలు వస్తాయో రావో చూడాలి మరీ..

# యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి చైర్‌పర్సన్‌గా ఆనంద్ మహీంద్రా



రంగారెడ్డి జిల్లా ముచ్చెర్లలో అభివృద్ధి చేయనున్న యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ చైర్‌పర్సన్‌గా మహీంద్రా చైర్‌పర్సన్ ఆనంద్ మహీంద్రా బాధ్యతలు స్వీకరించనున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఆగస్టు 5వ తేదీ సోమవారం తెలంగాణకు పెట్టుబడులను ఆకర్షించేందుకు ముఖ్యమంత్రి అమెరికాలో పర్యటిస్తున్న నేపథ్యంలో ఈ ప్రకటన వెలువడింది. ఇటీవల ముఖ్యమంత్రి ఆనంద్ మహీంద్రాతో సమావేశమై రాష్ట్రంలో మహీంద్రా గ్రూప్ పెట్టుబడులు తదితర అంశాలపై చర్చించారు. మహీంద్రా చైర్‌పర్సన్ తమ కంపెనీ పెట్టుబడి పెట్టి స్కిల్ యూనివర్సిటీకి ఒక బృందాన్ని పంపుతుందని పేర్కొన్నారు. ఫార్మా, నిర్మాణం, బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, ఇ-కామర్స్ - లాజిస్టిక్స్, రిటైల్, యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్ , కామిక్స్‌తో సహా 17 కోర్సులను స్కిల్ యూనివర్సిటీ ఆఫర్ చేస్తుంది. ప్రతి సంవత్సరం 20,000 మంది యువతకు శిక్షణ ఇవ్వనుంది. దశలవారీగా సంఖ్య పెరుగుతుంది. హైదరాబాద్‌లో ప్రధాన కార్యాలయం , ప్రధాన క్యాంపస్‌తో ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్య నమూనాలో భాగంగా విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయబడుతోంది. "జీవించడానికి సరైన నైపుణ్యాలు అవసరం. ప్రపంచవ్యాప్తంగా ఉద్యోగ ఆధారిత నైపుణ్యాలకు ప్రాముఖ్యత ఉంది. యువత నైపుణ్యం కోసం యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని స్థాపించాం. దీన్ని పీపీపీ మోడల్‌లో ఏర్పాటు చేసి అమలు చేస్తున్నారు. ప్రముఖ పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రా బాధ్యతలు స్వీకరించాల్సిందిగా అభ్యర్థించాను. వచ్చే రెండు రోజుల్లో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్కిల్లింగ్ యూనివర్శిటీ చైర్‌పర్సన్‌గా ఆనంద్ మహీంద్రా బాధ్యతలు చేపట్టే అవకాశం ఉందని రేవంత్ రెడ్డి అన్నారు. అమెరికాలో జరిగిన ఓ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

# షాద్ నగర్ ఘటన పై ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ కీలక వ్యాఖ్యలు



షాద్ నగర్ లో దారుణ ఘటన చోటు చేసుకున్న విషయం దాదాపు అందరికీ తెలిసిందే. బంగారం దొంగతనం కేసులో దళిత మహిళను షాద్ నగర్ పోలీసులు అత్యంత కిరాతకంగా కొట్టారు. థర్డ్ డిగ్రీని ఉపయోగించారు. తాజాగా మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డితో పాటు ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ బాధితురాలును పరామర్శించారు. అనంతరం ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడారు. దళిత మహిళ విషయంలో పోలీస్ అధికారులు బరితెగించి వ్యవహరించారని సీరియస్ అయ్యారు. గతంలో జరిగిన ఘటనలపై చర్యలు తీసుకోలేదని.. అందుకే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. ఘటనకు బాధ్యులైన ప్రతీ ఒక్కరిపైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తాము కూడా ఈ ఘటన పై మానవ హక్కుల సంఘం దృష్టికి తీసుకెళ్తామన్నారు. రాష్ట్ర పోలీస్ శాఖ సైతం ఆగ్రహం వ్యక్తం చేసింది. మహిళను చితకబాదిన కేసులో డీఐ రాంరెడ్డిని సైబరాబాద్ సీపీ అవినాశ్ మహంతి సస్పెండ్ చేశారు. డీఐ తో పాటు మరో ఐదుగురు కానిస్టేబుల్స్ ని కూడా సస్పెండ్ చేసినట్టు ఉత్తర్వులు జారీ చేశారు. వారిలో ఓ మహిళా కానిస్టేబుల్ కూడా ఉన్నారు.

# స్కూళ్ల పరిశుభ్రతకు నిధులు కేటాయించిన తెలంగాణ సర్కార్

హైదరాబాద్: రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల పరిశుభ్రత కోసం తెలంగాణ ప్రభుత్వం నిధులు కేటాయించింది. 'అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ'కి స్కూళ్ల పరిశుభ్రత బాధ్యతలను అప్పగించింది. విద్యార్థుల సంఖ్య ఆధారంగా గ్రాంటు మంజూరు చేసిన ప్రభుత్వం.. పాఠశాలల నిధులకు అదనంగా ఈ గ్రాంట్‌ను కేటాయించినట్లు తెలిపింది. పాఠశాలల్లో పరిశుభ్రత కొరవడిన నేపథ్యంలో పారిశుధ్య పనుల కోసం ప్రభుత్వం ఈ గ్రాంట్‌ను మంజూరు చేసింది.ఈ మేరకు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ఉత్తర్వులు విడుదల చేశారు. దీని ప్రకారం.. 30మంది లోపు విద్యార్థులు ఉన్న పాఠశాలకు రూ.3వేలు గ్రాంటుగా ఇవ్వనుంది. అలాగే, 31 నుంచి 100మంది విద్యార్థులున్న స్కూళ్లకు రూ.6వేలు, 101 నుంచి 250 మంది ఉంటే రూ.8వేలు, 251 నుంచి 500 లోపు విద్యార్థులుంటే రూ.12వేలు, 501 నుంచి 750 మంది ఉంటే 15వేలు, 750మంది కంటే అధికంగా ఉన్న స్కూళ్లకు రూ.20వేలు చొప్పున గ్రాంటుగా ఇవ్వనుంది. మొత్తం పది నెలల కాలానికి ఒకేసారి నిధులు విడుదల చేయనుంది.

# హైకోర్టులో అరవింద్ కేజ్రీవాల్కు చుక్కెదురు



హైదరాబాద్ : ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్కు హైకోర్టులో చుక్కెదురైంది. ఈ కేసులో సీబీఐ తనను అరెస్ట్ చేయడాన్ని ఆయన సవాల్ చేశారు. అయితే ఈ అరెస్ట్ను హైకోర్టు సమర్థించింది. కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్ను జస్టిస్ నీనా బన్సల్ కృష్ణ నేతృత్వంలోని ధర్మాసనం ఈరోజు కొట్టివేసింది. సరైన కారణాలు లేకుండా సీబీఐ అరెస్ట్ చేసిందని చెప్పడానికి ఆధారాలు లేవని పేర్కొంది. బెయిల్ కోసం చేసుకున్న దరఖాస్తును కూడా హైకోర్టు కొట్టివేసింది. అయితే బెయిల్ కోసం ట్రయల్ కోర్టులో దరఖాస్తు చేసుకోవచ్చునని సూచించింది. ఢిల్లీ మద్యం పాలసీ కేసులో మనీలాండరింగ్ ఆరోపణలపై తొలుత ఈడీ కేజ్రీవాల్ను మార్చి 21న అరెస్ట్ చేసింది. ఈ కేసులో ఆయనకు ఊరట లభించినప్పటికీ సీబీఐ అరెస్ట్ విషయంలో జైల్లోనే ఉండిపోయారు. ఈడీ కేసులో జులై 12న ఆయనకు బెయిల్ లభించింది.

# 2029లోనూ ప్రధాని అభ్యర్థి మోడీనే..



2029 లోక్సభ ఎన్నికల్లోనూ ఎన్డీయే కూటమే అధికారంలోకి వస్తుందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుత పదవీ కాలాన్ని కూడా ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవతంగా పూర్తి చేస్తామన్నారు. చండీగఢ్ లోని మణిమజ్రాలో నీటి సరఫరా ప్రాజెక్టును అమిత్ షా ప్రారంభించారు. 'ప్రతిపక్షాలు ఎన్ని చెప్పినా బీజేపీ నేతలు ఆందోళన చెందకండి. ఎందుకంటే 2029లో కూడా మనమే అధికారంలోకి వస్తున్నాం. ఎన్డీయే తిరిగి నాలుగోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుంది. మళ్లీ మోడీనే ప్రధాన మంత్రి అవుతారు. ఈ విషయంపై స్పష్టమైన హామీ ఇస్తున్నా" అని చెప్పారు. ఏదో కొంత విజయం దక్కడంతో తాము ఎంతో విజయం సాధించామని ప్రతిపక్షాలు భావిస్తున్నాయని, అయితే మూడు ఎన్నికల్లో కాంగ్రెస్ కు వచ్చిన సీట్లకంటే 2021 లోక్సభ ఎన్నికల్లో బీజేపీ ఎక్కువ సీట్లు సాధించిందన్న విషయం వారికి తెలియడం లేదన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఎక్కువ రోజులు నడవదని చెప్తున్న వారు.. దేశంలో అస్థిరతను సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు అమిత్ షా. తమ ప్రభుత్వం ఐదేళ్ల అధికారాన్ని పూర్తి చేసుకుంటుందని, తదుపరి అధికారం కూడా తమదేనని ప్రతిపక్ష మిత్రులకు చెప్పాలను కుంటున్నానని అమిత్ షా అన్నారు. ప్రతిపక్షం తమ రోల్ ను కూడా సమర్థంగా పోషించలేకపోతున్నారని ఎద్దేవా చేశారు.

# ఎస్సీ రిజర్వేషన్ల అమలు ఎలా




హైదరాబాద్,: ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను వర్గీకరించే అధికారం రాష్ట్రాలకు ఉన్నదంటూ ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో తెలంగాణలో ఎలా అమలు చేస్తారనేది ఆసక్తికరంగా మారిం ది. ఇప్పటికప్పుడు ఆర్డినెన్స్‌ను తీసుకొచ్చి రాష్ట్రంలో అమలు చేస్తామని అసెంబ్లీ వేదికగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. అది అంత సులువు కాదని, అనేక సవాళ్లు ఉన్నాయని ద ళిత మేధావులు అభిప్రాయపడుతున్నారు. సవాళ్లను అధిగమించాలంటే సమగ్ర కులగణన ఒక్కటే పరిష్కారమని చెప్పుతున్నారు.

## కమిషన్ వేస్తారా

ఎస్సీలకు రాజ్యాంగబద్ధంగా 15% రిజర్వేషన్ అమలవుతున్నది. ఆ కోటాలో మాలలే ఎకువగా లబ్ధి పొందుతున్నారంటూ మాదిగ లు పోరాటబాట పట్టడంతో 1995లో అప్పటి ప్రభుత్వం జస్టిస్ రామచంద్రరాజు కమిషన్‌ను నియమించింది. మాదిగల వాదనను సమర్థిస్తూ ఆ కమిషన్ 1996లో నివేదిక సమర్పించింది. దాని ఆధారంగా ఎస్సీ కోటాను ఏ, బీ, సీ, డీగా విభజించారు. 2000లో ఉమ్మడి ఏపీ ప్రభుత్వం ఎస్సీలను వర్గీకరిస్తూ రిజర్వేషన్ల హేతుబద్ధీకరణ చట్టం చేసింది. అయితే ఆ అధికారం రాష్ట్రాలకు లేదంటూ సుప్రీంకోర్టు 2004లో కొట్టివేసింది. అనంతరం సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వశాఖ ఉషామెహ్రా కమిషన్‌ను ఏర్పాటుచేసింది. రాజ్యాం గ సవరణ ద్వారా రాష్ట్రాలు కులాల వర్గీకరణ ను చేపట్టవచ్చని కమిషన్ సిఫారసు చేసింది. అది అమలుకు నోచుకోలేదు. అవేవీ లేకుండానే ఎస్సీ రిజర్వేషన్‌ను వర్గీకరణ చేసుకునే అధికారం రాష్ట్రాలకు ఉన్నదని తాజాగా సు ప్రీంకోర్టు తీర్పు చెప్పింది. వర్గీకరణను అమ లు చేయాలంటే ప్రత్యేకంగా కమిషన్‌ను ఏర్పా టు చేయాల్సి ఉంటుందని న్యాయకోవిదులు అభిప్రాయపడుతున్నారు. సామాజిక, ఆర్థిక వెనకబాటుతనాన్ని తొలగించి, సమాన అవకాశాలను కల్పించాలన్నదే రాజ్యాంగంలోని అధికరణలు 15, 16 ఉద్దేశమని వివరిస్తున్నా రు. ఎస్సీల్లోని కులాలవారీగా అసమాన తలను గుర్తించాలని, ఆ తరువాతే ఏబీసీడీల వర్గీకరణ సాధ్యమవుతుందని చెప్తున్నారు.

## రాష్ట్రంలో కొన్ని కులాలు లేనేలేవు

తెలంగాణలో అధికారికంగా గుర్తింపు పొందిన ఎస్సీ ఉపకులాల సంఖ్య 59. 'ఏ' గ్రూపులో రెల్లి, దాని అనుబంధ కులాలు సహా మొత్తం 12 కులాలను కలుపుతూ వారికి 1% కోటా ఇచ్చారు. వాటిని అట్టడుగు స్థానంలో ఉన్న కులాలుగా గుర్తించారు. 'బీ' గ్రూపులో మాదిగ, దాని ఉపకులాలు మొత్తం 18 కులాలను చేరుస్తూ వారికి 7% కోటా, 'సీ'లో మాల, దాని ఉపకులాలు మొత్తం 25 కులాలను చేరుస్తూ వారికి 6% కోటా, 'డీ'లో ఆది ఆంధ్రులతోపాటు మొత్తం 4 కులాలను చేర్చి, 1% కోటా నిర్ణయించారు. అయితే ప్రస్తుతం ఇందులోని కొన్ని కులాలు రాష్ట్రంలోనే లేవని దళిత మేధావులు చెప్తున్నారు.

## ఉపకులాలకు సర్టిఫికెట్లేవీ?

తెలంగాణలో మొత్తం 59 ఎస్సీ కులాల్లో మాల, మాదిగ మినహా 57 ఉపకులాలున్నా యి. దశాబ్దాలుగా 52 ఉపకులాలకు సర్టిఫికెట్లే జారీ చేయని పరిస్థితి క్షేత్రస్థాయిలో నెలకొన్న ది. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ అమలుకు ఎదురవుతున్న సవాళ్లన్నింటికీ కులగణన ఒక్కటే పరిష్కారమని దళిత మేధావులు స్పష్టంచేస్తున్నారు. 2011 జనాభా లెకల ప్రకారం ఎస్సీల సంఖ్య 54.08 లక్షలు. 2014లో ఆ సంఖ్య 64.44 లక్షలుగా తేలింది. ఇప్పటివరకు జనాభా లెకల్లో ఎస్సీ, ఎస్టీలుగా గణిస్తున్నారే తప్ప ఉపకులాల వివరాలకు, సామాజిక, ఆర్థిక స్థితిగతులకు ప్రాధాన్యం ఇవ్వడం లేదు. ఏబీసీడీ వర్గీకరణను అమలు చేయాలంటే సుప్రీంతీర్పు ప్రకారం ముందుగా ఎస్సీ జాబితాలోని కులాల లెక్క తీయాల్సి ఉంటుంది. ఎస్సీ వర్గీకరణ అంశం అనేక సవాళ్లతో కూడుకుని ఉండటంతో అందరి చూపు ప్రభుత్వం వైపే ఉన్నది.

## కులగణన చేపట్టాల్సిందే

ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణను అందరూ స్వాగతించాల్సిందే. ఇందుకోసం ప్రభుత్వం ఎస్సీ కులగణనను నిర్వహించాలి. ఇప్పటివరకు ఎస్సీ రిజర్వేషన్ల ద్వారా ఎక్కువగా మాల, మాదిగకులాలే పూర్తిగా లబ్ధిపొందాయి. ఇత ర వెనకబడ్డ 57 ఉపకులాలు తీవ్రంగా నష్టపోయాయి. ఏ ఒక కులానికి మరో కులం ఉపకులం కాదు. వెంకటేశం, ఎస్సీ ఉపకులాల హకుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు


## వర్గీకరణతో సమాన అవకాశాలు కల్పించాలి

ఎస్సీ వర్గీకరణకు రాష్ట్రాలకు అధికారం క ల్పిస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుతో ఎస్సీల్లోని అన్ని కులాలు సమాన అవకాశాలను పొందేందుకు మార్గం సుగమమైంది. ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పు అమలుకు చర్యలు చేపట్టాలి. తీర్పు అమలుకు మొట్టమొదటగా రాష్ట్రంలోని ఎస్సీ కులాల జనాభా లెక్కలను, ఆర్థిక, సామాజిక స్థితిగతులను వెలికితీయాలి. - డాక్టర్ శ్రీనివాస్,ఎస్సీ మేధావుల ఫోరం అధ్యక్షుడు

## ఎస్సీ ఉప వర్గీకరణ తీర్పుపై అప్పీల్ చేస్తాం బీకేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్

ఎస్సీ రిజర్వేషన్లను ఉప వర్గీకరించేందుకు రాష్ట్రాలకు అనుమతిస్తూ సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పును వ్యతిరేకిస్తున్నట్టు 'లోక్ జనశక్తి పార్టీ' (రామ్‌విలాస్) నేత, కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్ పేర్కొన్నారు. ఈ తీర్పుపై సుప్రీంకోర్టులో అప్పీలు చేయనున్నట్టు స్పష్టం చేశారు. దళితుల కోటాలో క్రిమీలేయర్‌ను తీసుకురావటాన్ని కూడా వ్యతిరేకిస్తున్నామన్నారు. దళితులకు క్రిమీలేయర్ నిబంధనను వర్తింపజేసేలా ఎలాంటి ప్రయత్నం జరిగినా, దానిని అడ్డుకుంటామని కేంద్రమంత్రి, రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు రామ్‌దాస్ అథవాలే హెచ్చరించారు. అయితే ఎస్సీల రిజర్వేషన్ల వర్గీకరణతో.. వారిలో అత్యంత వెనుకబడిన వారికి న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# నిద్రారాక్షసం



కడుపు నిండా తిండి, కంటి నిండా నిద్ర లేకుండా రోజుల తరబడి గడపడం అసాధ్యం. బొందిలో ప్రాణం నిలిచి ఉండాలంటే, ఈ రెండూ తప్పనిసరి. తిండి, నిద్ర మనుషులకే కాదు, జంతువులకూ అవసరమే! జంతువులకు నిద్ర ముంచుకొచ్చినప్పుడు నిద్రపోవడమే తెలుసు గాని, నిద్ర గురించి ఆలోచించడం తెలీదు. మనం మనుషులం. జంతువులతో పోల్చుకుంటే జ్ఞానులం. 'ఆహార నిద్రా భయ మైథునాని/ సామాన్య మేతత్పశుభిర్నరాణాం/ జ్ఞానం హి తేషా మధికో విశేషో/ జ్ఞానేన హీన్యా పశుభిస్సమానాః' అని పూర్వకవి సంస్కృతంలో పలికాడు. ఆహార నిద్రా భయ మైథునాలు మనుషులకు, జంతువులకు సమానమే! మిగిలిన జంతు సమూహం నుంచి మనిషిని వేరు చేసే లక్షణం జ్ఞానం మాత్రమే! జ్ఞానమే గనుక లేకుంటే, మనుషులకు, జంతువులకు తేడా ఏమీ ఉండదు. అందువల్ల జంతువుల కంటే జ్ఞానులైన మనుషులకు నానా విషయాలలో అవసర పరిజ్ఞానమూ అనవసర పరిజ్ఞానమూ సహజ లక్షణం. అందులో భాగంగానే మనుషులకు నిద్ర గురించిన పరిజ్ఞానం ఉండటం అంతే సహజం. నిద్ర ఎప్పుడు రావడం సహజమో, ఎంతసేపు నిద్రపోవాలో, సుఖనిద్రకు ఎలాంటి పరిసరాలు, పరిస్థితులు అనుకూలిస్తాయో మనుషులకు బాగా తెలుసు. బహుశా, ఈ జ్ఞానభారం వల్లనే నిద్రలేమి సమస్యలు కూడా మనుషుల్లోనే ఎక్కువ. 'ఆకలి రుచి ఎరుగదు, నిద్ర సుఖమెరుగదు' అని మనకో నానుడి ఉంది. కొంత వరకు ఆ మాట నిజమే కావచ్చు గాని, సర్వసుఖాలు అందుబాటులో ఉన్నా, కంటి నిండా కునుకు లేక తిప్పలు పడే మనుషులు ప్రపంచమంతటా లెక్కకు మిక్కిలిగా ఉన్నారు. 'నిద్ర మంచిది, మరణం మెరుగైనదిబీ అయితే, అత్యుత్తమమైనదేదీ ఇంకా పుట్టలేదు' అని జర్మన్ కవి, రచయిత హేన్రిక్ హేనీ అన్నాడు. మరణాన్ని మనవాళ్లు శాశ్వతనిద్రగా అభివర్ణిస్తారు. శాశ్వతనిద్రలోకి జారుకునేలోగా మనిషికి జీవనయాత్ర తప్పదు. జీవనయాత్ర సజావుగా సాగడానికి ప్రతిరోజూ తగినంత నిద్ర అవసరం. ప్రశాంతమైన నిద్రతోనే మనశ్శరీరాలు జవజీవాలను పుంజుకుంటాయి. దైనందిన నిత్య నైమిత్తిక కార్యకలాపాలకు సంసిద్ధమవుతాయి. రోజంతా పనిచేసి అలసి సొలసిన శరీరానికి విశ్రాంతి, మనసుకు ప్రశాంతత అవసరం. ఈ రెండూ నిద్రతోనే దొరుకుతాయి. అయితే, సంక్లిష్టమయమైన ఆధునిక జీవనశైలి మనుషులను నిద్రకు దూరం చేస్తోంది. 'కునుకు పడితె మనసు కాస్త కుదుట పడతది/ కుదుట పడ్డ మనసు తీపి కలలు కంటది' అన్నాడు మనసుకవి ఆత్రేయ. మనసుకు కుదురు లేనప్పుడు పట్టేది చెదురు మదురు నిద్రే! చెదురు మదురు నిద్రలో తీపికలలు కాదు, పీడకలలు వస్తాయి. 'కంటికి నిద్రవచ్చునె? సుఖంబగునె రతికేళి? జిహ్వకున్/ వంటక మిందునే? యితర వైభవముల్ పదివేలు మానసం/బంటునె? మానుషంబుగల యట్టి మనుష్యన కెట్టివానికిన్/ గంటకుడైన శాత్రవుడొకండు తనంతటి వాడు గల్గినన్' అన్నాడు శ్రీనాథుడు. ఈ పద్యం 'కాశీఖండం'లోనిది. ఇది వింధ్యుడి స్వగతం. వింధ్యుడికి సమ ఉజ్జీ మేరువు. సూర్యుడు మేరువు చుట్టూ ప్రదక్షిణంగా పయనిస్తాడు. దేవతలు మేరుపర్వతాన్నే గౌరవిస్తారు. మేరువు కన్నా తానేమీ తక్కువ కాకున్నా, తనకు దక్కని గౌరవం మేరువుకు దక్కడం పట్ల అసూయతో రగిలిపోయే వింధ్యుడి కంటికి కునుకు పట్టకపోవడం సహజమే కదా! పురాణాల్లో మేరువు, వింధ్య పర్వతాలే అయినా, శ్రీనాథుడు రాసిన ఈ పద్యం మాత్రం మానవ ప్రవృత్తులకు అద్దం పడుతుంది. నిద్రను కరవు చేసే అనేకానేక కారణాల్లో సమ ఉజ్జీ అయిన ప్రత్యర్థితో తలెత్తే స్పర్థ కూడా ఒకటి. నిద్ర పట్ల అవగాహన మనుషులకు ప్రాచీనకాలం నుంచి ఉండేది. నిద్రకు భంగం కలిగించే అంశాలు, ప్రశాంతమైన నిద్ర ఆవశ్యకతను నాటి మానవులు బాగానే గుర్తించారు. ప్రాచీన నాగరికతలలో నిద్రను దేవతగా ఆరాధించేవారు. కావ్య పురాణేతిహాసాల్లో నిద్ర ప్రస్తావన విరివిగా కనిపిస్తుంది. రామాయణంలో కుంభకర్ణుడి నిద్ర, ఊర్మిళాదేవి నిద్ర సుదీర్ఘకాల నిద్రలకు ఉదాహరణలు. ఆకలి దప్పులను, నిద్రను జయించడానికి విశ్వామిత్రుడు రామలక్ష్మణులకు బల అతిబల విద్యలను ఉపదేశించిన ఉదంతం కూడా రామాయణంలో ఉంది. అరణ్యవాస కాలంలోను, లంకలో రామరావణ యుద్ధకాలంలోను బల అతిబల విద్యలు లక్ష్మణుడికి బాగా అక్కరకు వచ్చాయి. అరణ్యవాసానికి వెళ్లినది మొదలుకొని, రావణ సంహారం తర్వాత శ్రీరామ పట్టాభిషేకం వరకు లక్ష్మణుడు నిద్రపోలేదు. అంతకాలమూ అతడి అర్ధాంగి ఊర్మిళ నిద్రపోతూనే ఉంది. సరిగా రామ పట్టాభిషేకం జరుగుతుండగా, లక్ష్మణుడికి నిద్ర ముంచుకొచ్చి రెప్పలు మూతబడ్డాయి. అప్పుడు తన అవస్థకు తానే నవ్వుకున్నాడు లక్ష్మణుడు. పట్టాభిషేక సమయంలో లక్ష్మణుడు నవ్విన నవ్వును అక్కడ ఉన్న ప్రముఖుల్లో ఒక్కొక్కరు ఒక్కోలా అర్థం చేసుకున్నారు. అదంతా వేరే కథ. పురాణాల ప్రకారం నిద్రకు దూరంగా ఎక్కువకాలం గడిపిన రికార్డు లక్ష్మణుడిదే! అయితే, నూయెన్ న్యోక్ మై కిమ్ అనే యాభయ్యేళ్ల వియత్నాం మహిళ గడచిన ముప్పయ్యేళ్లుగా కనీసం నిమిషమైనా నిద్రపోలేదట! ఇన్నాళ్లుగా నిద్రపోకున్నా, ఆమె ఆరోగ్యంగా ఉండటం చూసి వైద్యులు సైతం విస్తుపోతున్నారు. ఈ నిద్రలేని నీలాంబరి ఉదంతం ఒక నిద్రారాక్షసం.

# దేవుడు మెచ్చే కార్యం అవయవదానం



అనారోగ్యంతో ఉన్నపుడుగానీ ఆరోగ్యం విలువ అర్థం కాదు. ఆధునిక ఆహారపు అలవాట్లూ, జీవనవిధానమూ మానవశరీరంలో కలిగిస్తున్న విధ్వంసం భయపెట్టే స్థాయిలో ఉంది. కొవిడ్ తర్వాత చిన్న వయసువారు సైతం గుండెపోటుకు గురవడం, ఊపిరితిత్తులు, కాలేయం, కిడ్నీలు వంటి ప్రధాన అవయవాలు దెబ్బతినడం.. వైద్యశాస్త్ర వర్గాలను సైతం కలవర పెడుతున్నాయి. అవయవాల మార్పిడి అవసరం రానురానూ పెరుగుతోంది. ఆధునిక వైద్యశాస్త్ర పరిజ్ఞానం వల్ల అవయవ మార్పిడి సులభతరం అవుతూ వస్తోంది. దేశంలో అవయవ మార్పిడి చేసే వైద్యనిపుణులు పెరిగారు. ఆసుపత్రులు పెరిగాయి. మార్పిడికి అవసరమైన అవయవాల లభ్యత మాత్రం పెరగలేదు. అవయవాల అమరికకై ఎదురు చూస్తున్నవారి సంఖ్య లక్షల్లో ఉండగా, దాతలు వేలల్లోనే ఉన్నారు. రకరకాల కారణాలతో చనిపోతున్నవారి నుంచి అవయవాలు సేకరించగలిగితే వేలాదిమందికి తిరిగి ప్రాణం పోయవచ్చు. అవయవదానం పట్ల తగిన అవగాహన లేకపోవడమే ఇందుకు కారణం. వివిధ ప్రమాదాల్లో చనిపోతున్నవారి నుంచి, బ్రెయిన్‌డెడ్ అయిన వారి నుంచి సేకరించే అవయవాలు అనేక ప్రాణాలను నిలుపగలవు. కానీ, కుల, మత పరమైన నమ్మకాలు, విశ్వాసాలు అవయవదానానికి అడ్డుగా మారుతున్నాయి. అవయవదానం ద్వారా చనిపోయినా జీవించవచ్చనే అభిప్రాయాన్ని ప్రజల్లో నాటుకునేలా చేయాల్సిన అవసరం చాలా ఉంది. అవయవదానంపై విశేష పరిశోధనలకు కృషి చేసినందుకు రొనాల్డ్ లీ హెర్రిక్‌కి 1990లో నోబెల్ బహుమతి ప్రకటించారు. ఆ స్ఫూర్తిని గుర్తు చేయడానికే ప్రపంచ అవయవదాన దినోత్సవంగా ఆగస్టు 3న జరుపుకుంటున్నారు. మనదేశంలో తొలి గుండె మార్పిడి జరిగిన 1994 ఆగస్టు 3ను జాతీయ అవయవదాన దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీ అయ్యింది. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ అవయవదాన ఒప్పంద పత్రాలు ఇవ్వవచ్చు. భవిష్యత్తులో ఏ కారణం చేత అయినా మరణం సంభవిస్తే, తమ శరీరంలో కళ్లు సహా ఉపయోగపడే అవయవాలను సేకరించి అవసరమైనవారికి వినియోగించవచ్చు అనే ప్రమాణ పత్రం అది. 1997లోనే నేను ఈ పవిత్ర కార్యక్రమం కుటుంబ సహకారంతో పూర్తి చేసాను. 27 ఏళ్ల తర్వాత కూడా ఇప్పటికీ అవయవదానంపై సమాజంలో పెద్దగా చైతన్యం పెరగకపోవడం ఆందోళనపరుస్తోంది. వయసురీత్యానో, ఆరోగ్య సమస్యలతోనో, ఎదురుచూడని ప్రమాదాలలోనో చనిపోయిన వారు మొత్తం శరీరాన్నీ, లేదా మొత్తం అవయవాలనూ దానం చేయవచ్చు. చనిపోయిన తర్వాత కూడా, మరికొంతమందిలో, కొన్నేళ్లపాటు బ్రతికుంటారు. అవయవ దానానికి వయసుతో నిమిత్తం లేదు. గుండె, మూత్రపిండాలు, కాలేయం, ఊపిరితిత్తులు, క్లోమగ్రంథి (పేంక్రియాస్) వంటి అవయవాలు దెబ్బతిన్నవారు మరణానికి చేరువ అవుతూ, శారీరకంగా, ఆర్థికంగా చితికిపోతూ ఉంటారు. ఇటువంటి స్థితిలో ఉన్నవారికి అవయవ మార్పిడి పునర్జన్మను ఇస్తుంది. మరీ పసివయసు పిల్లలు అవయవాల సమస్యతో కళ్ల ముందే కృశించిపోతూ ఉంటే తల్లిదండ్రులు అనుభవించే నరకం చెప్పనలవిగానిది. ఈ నరకబాధ నుంచి విముక్తి కలిగించగలగడం కన్నా పుణ్యం ఏముంటుంది? ఏ దేవుడైనా మెచ్చే కార్యమే ఇది. అవయవదాన చైతన్య కార్యక్రమం పెద్ద ఎత్తున జరగాలి. నేషనల్ ఆర్గాన్, టిష్యూ ట్రాన్స్‌ప్లాంట్ ఆర్గనైజేషన్ (ఎన్.ఒ.టి.టి.ఒ.), మోహన్ ఫౌండేషన్, నర్మద కిడ్నీ ఫౌండేషన్ వంటి సంస్థలకు అవయవదాన ఒప్పంద విల్లు పత్రాలను ఇవ్వవచ్చు. సమీపంలోని ఏ ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించినా ఇందుకు సంబంధించిన వివరాలు తెలుస్తాయి. కేన్సర్, ఎయిడ్స్, కుటుంబ నియంత్రణ వంటి కార్యక్రమాలకు ఇచ్చినంత ప్రాధాన్యాన్ని ప్రభుత్వం అవయవదాన కార్యక్రమానికి కూడా ఇవ్వాలి. ప్రచారం ఉధృతంగా సాగాలి. ప్రాథమిక స్థాయిలోనే అవయవదానం ప్రాధాన్యాన్ని, అవసరాన్ని పిల్లలకు కలిగేలా పాఠ్యాంశాల్లో భాగం చేయాలి. ఇదో మానవీయ కార్యమనే నమ్మకం కలిగించాలి. వ్యాపార ప్రకటనల్లో దర్శనమిచ్చే క్రికెటర్లు, నటులు, ప్రముఖులు, స్వచ్ఛందంగా అవయవదానపు ప్రకటనల్లో కనిపించాలి. ప్రభుత్వ ఉద్యోగులు, జీతభత్యాలను అందుకుంటున్న రాజకీయ నాయకులు అవయదానాలకు ముందుకు రావాలి. తాము అవయవదానానికి సిద్ధపడి ఒప్పంద పత్రాలు ఇచ్చామని ప్రకటించాలి. ఇందువల్ల సాధారణ ప్రజలు పెద్ద సంఖ్యలో ముందుకు వస్తారు.